
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 31, డిసెంబర్ 2024 16 పేజీలు







ప్రజాస్వామ్య పరిరక్షణకు మతతత్వ బీజేపీ నుంచి దేశాన్ని విముక్తి చేయాలి

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను తిడితే అమిత్ షా దేశంలో తిరగలేడు

అదాని, అంబానీలను రక్షిస్తున్న మోదీ, బీజేపి

ప్రతి పల్లె, పట్టణాల్లో ఎర్ర జెండా ఎగరాలి

సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా

2 లో..

# ప్రజాస్వామ్య, లౌకిక వామపక్ష శక్తులు ఐక్యంగా.. పోరాడాలి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 30 :** ప్రజాస్వామ్య పరిరక్షణకు మతతత్వ ఫాసిస్టు ఆర్ బిజెపి రాజ్ నుంచి భారతదేశాన్ని విముక్తి చేయాలని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా పిలుపునిచ్చారు. ఇందుకు దేశంలోని అన్ని ప్రజాస్వామ్య, లౌకిక, వామపక్ష శక్తులన్నీ ఐక్యంగా పోరాటం చేయాలన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీతో పాటు కమ్యూనిస్టు పార్టీ కూడా పోరాటం చేసిందని, అదే స్ఫూర్తితో మరోసారి బిజెపి, ఆర్ శక్తులకు వ్యతిరేకంగా లౌకిక, ప్రజాస్వామ్య శక్తులు కలిసి పోరాటం చేయాల్సిన అవసరం ఉన్నదని రాజా ఉద్ఘాటించారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పోరాటాల ఖిల్లా నల్లగొండ జిల్లాలో భారీ బహిరంగసభను నిర్వహించారు.

సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట రెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభకు ముఖ్యఅతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు హాజరయ్యారు. సభలో డి.రాజా ప్రసంగిస్తూ వందేళ్ళ కింద స్థాపించబడిన భారత కమ్యూనిస్టు పార్టీ భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని నినదించిన మొట్టమొదటి పార్టీ అని, వలసవాదులకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేసిందని



# జిల్లాలో తగ్గుముఖం పట్టిన.. నేరాలు

2 లో..

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం లో సోమవారం జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ విలేకరుల సమావేశం నిర్వహించి జిల్లా పోలీసు వార్షిక నివేదికను వెల్లడించారు.సూర్యాపేట జిల్లా పోలీసు స్నేహపూర్వక పోలీస్ విధానం అవలంబిస్తూ బాధ్యతాయుతంగా పారదర్శకంగా పనిచేస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి శాంతి భద్రతల పరిరక్షణలో బాగా కృషి చేస్తున్నాం అని, ఈ సంవత్సరం బాగా పని చేశామని,

**ఈ ఏడాది 7,178 కేసులు నమోదు**

**కొత్త చట్టాల కింద 3,513 కేసులు**

**38 గంజాయి కేసులు**

**ఈ ఏడాది రోడ్డు ప్రమాదాల్లో 262 మంది మృతి**

**వార్షిక నివేదికను వెల్లడించిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**






2 లో..

# ఈజీఎస్ పనులు సకాలంలో... పూర్తి చేయాలి

## కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)

ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపట్టిన 6 కేటగిరీల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు ,ఏపీవోలు, ఎంపీఓలు, ఈసీలతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ , మహిళా శక్తి ఉపాధి భరోసా పథకంలో క్యాటిల్ షెడ్లు, అజోల, నాడప్ కంపోస్ట్ ఫిట్, వర్మి కం ఫోర్ట్ పిట్, పౌల్ట్రీ షెడ్, వంటి పనులను చేపట్టాలని మండల

# ప్రజాస్వామ్య, లౌకిక, వామపక్ష శక్తులన్నీ ఐక్యంగా పోరాడాలి

(మొదటి పేజీ తరువాయి..)

తెలిపారు. అదే వందేళ్ళ క్రితం ఏర్పాటైన ఆర్ భారత స్వాతంత్రోద్యమంలో, బ్రిటీష్, ఫ్రెంచ్, పోర్చుగీస్ వలసవాదులకు వ్యతిరేకంగా స్వాతంత్రోద్యమంలో పాల్గొనలేదని విమర్శించారు. బిజెపి గురువు ఆర్ అని, దాని రాజకీయ విభాగమే బిజెపి అని అన్నారు. కమ్యూనిస్టు నాయకులు స్వాతంత్ర్యపూర్వమే భారతదేశ భవిష్యత్తు కోసం దేశాన్ని ముందుకు నడిపించే ఆలోచనతో రాజ్యాంగ సభ కావాలని కోరారని తెలిపారు. భారతదేశం మతపరమైన దేశం కావొద్దని, భారతదేశం లౌకిక గణ తంత్ర, ప్రజాతంత్ర దేశంగా ఫరిగడవిల్లాలని కమ్యూనిస్టులు నాడు కోరుకున్నారని, మతతత్వవాదులను, మతతత్వ సంస్థలకు చెందిన సభ్యులను సిపిఐ సభ్యునిగా చేర్చుకోవద్దని నిర్ణయించిన మొట్ట మొదటి పార్టీ సిపిఐ అని రాజా చెప్పారు. రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సైతం భారతదేశాన్ని మతతత్వ దేశంగా మార్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారని, హిందూదేశంగా మారితే భారతదేశానికి పెను విపత్తుగా పరిణమిస్తుందని హెచ్చరించారని రాజా గుర్తు చేశారు. ప్రస్తుతం రాజ్యాంగానికి, దేశానికి , ప్రజాస్వామ్యానికి బిజెపి, ఆర్ నుంచి పెనుప్రమాదం ఏర్పడిందన్నారు. వారి నుంచి దేశాన్ని పరిరక్షించడం, లౌకిక, ప్రజాస్వామ్య దేశంగా కాపాడుకోవడం పెద్ద సవాల్ మారిందన్నారు. అప్పుడు బ్రిటిష్ పోర్చుగీస్ నుంచి భారతదేశాన్ని విముక్తి చేసినట్టే, నేడు మతతత్వ, ఫాసిస్టులు, విభజన శక్తులైన బిజెపి, ఆర్ పారదోలే లక్షంగా చేసుకుని పనిచేయాల్సిన చారిత్రక కర్తవ్యం కమ్యూనిస్టులపై ఉందన్నారు. అంబేద్కర్ తిడితే అమిత్ దేశంలో తిరగలేడు కేంద్రం హోం శాఖ మంత్రి అమిత్ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఇలాగే తిడితే భారతదేశంలో తిరిగే పరిస్థితి ఉండబోదని, ప్రజలు తిరగబడుతారని , పోరాటం చేస్తారని రాజా హెచ్చరించారు. అమిత్ షా తక్షణమే క్షమాపణ చెప్పి, తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని , ఆయన తన మంత్రి పదవికి రాజీనామా చేయకపోతే ప్రధాని మోదీ హోంశాఖ మంత్రి పదవి నుంచి అమిత్ షాను తొలగించాలని రాజా డిమాండ్ చేశారు. అమిత్ హోం మంత్రిగా ఉండేందుకు ఏ మాత్రం హక్కు లేదని స్పష్టం చేశారు. విద్య, ఉపాధి కల్పన, గృహవసతి, విద్యాహక్కు, ప్రాథమిక హక్కులు ఉండాలని రాజ్యాంగం చెబుతుందని, పౌరులు గౌరవంగా ఉండాలని, రోడ్లపైన ఎవ్వరూ అడుక్కోవద్దని, తిండిలేకుండా ఉండకూడదని రాజ్యాంగంలో పొందపర్చిన విషయాన్ని రాజా వివరించారు. ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం ఉండాలని రాజ్యాంగం చెబుతుందని, కానీ 75 సంవత్సరాల రాజ్యాంగ వార్షికోత్సవాలు జరుపుకుంటున్నప్పటికీ పేదలకు, సామాన్యులకు సమానత్వం, సౌభ్రాతృత్వం ఎక్కడ ఉన్నదని, ఎక్కడ న్యాయం అందుతుందని రాజా ప్రశ్నించారు. ఇప్పటికీ క్రిస్టియన్లు, ముస్లింపై దాడులు జరుగుతున్నాయని, దళితులు, ఆదివాసీలపై అత్యాచారాలు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు. భారతదేశంలో ప్రస్తుతం దళితు, గిరిజనులు, మహిళలు, పిల్లలకు భద్రత లేదని రాజా ఆందోళన వ్యక్తం చేశారు. అదాని, అంబానిలను రక్షిస్తున్న మోదీ, బిజెపి అదాని,అంబానిలను ప్రధాని మోదీ, బిజెపి రక్షిస్తోందని రాజా విమర్శించారు. అదాని ప్రపంచ వ్యాపార వేత్తల్లోనే బిలినియర్ మారారని, ఆయనపై అమెరికా దేశంలో చార్జ్‌షీట్ దాఖలు చేసినా, ఆయనపై చర్చకు, చర్యకు మోదీ అంగీకరించడంలేదని, ఆయనను కాపాడేందుకు మోదీ ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. పేదలు, కార్మిక, రైతులకు మోదీ, బిజెపి ప్రభుత్వం వ్యతిరేకమని, అదాని, అంబాని లాంటి ఆశ్రిత పెట్టుబడిదారులకు వారు అనుకూలమని, అందుకే దేశంలో ఆర్థిక అసమానతలు నెలకొన్నాయని అన్నారు. దేశంలో పిల్లలు, మహిళలు రక్తహీనతతో బాదపడుతున్నట్టు సాక్షాత్తు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయని రాజా అన్నారు. ప్రధాని మోదీ ఒక వైపు వికసిత్ భారత్ అని చెబుతున్నారని, మరోవైపు పెరిగిన ధరలతో ప్రజలు బాధపడుతున్నారని, వికసిత్ భారత్ ఎక్కడ ఉన్నదని రాజా కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రతి పల్లె, పట్టణాల్లో ఎర్ర జెండా ఎగరాలె: రాజా భారతదేశంలో అంటరానితనానికి వ్యతిరేకంగా కుల, మత రహిత నూతన సమాజం కోసం, సోసలిస్టు భారతదేశం కోసం పోరాటం చేయాలని, అదే మన ముందు ఉన్న లక్షం అని రాజా సూచించారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఎర్రజెండా లేని పల్లెలు, పట్టణాలు ఉండరాదని, ప్రతి గ్రామ, మున్సిపాలిటీల్లో కమ్యూనిస్టు పార్టీ బలంగా ఎదగాలని, ఆ దిశగా కమ్యూనిస్టు పార్టీ ముందుకు సాగాలని రాజా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. భారతదేశాన్ని బిజెపి, ఆర్ ప్రజా వ్యతిరేక విధానాల నుంచి విముక్తి కలిగించేందుకు ఎర్ర జెండా ముందుండి పోరాడాలని, సిపిఐని మరింత బలోపేతం చేయాల్సిన సమయం ఆసన్న మైందని రాజా అన్నారు. ఎర్ర జెండా మరింత ఉన్నతంగా ఎదగాలని, పట్టణాలు, గ్రామాలకు చేరాలన్నారు. నాటి బ్రిటీష్ పాలకులు భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించకుండా మొగ్గలోనే తుంచి వేసేందుకు మీరట్, లాహోర్, కాన్పూర్ తదితర కుట్ర కేసులను మోపారని, వాటిని ఎదుర్కొని కమ్యూనిస్టు విప్లవకారులు భారత కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేశారని రాజా గుర్తు చేశారు. నాటి విప్లవకారుల వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడం మనకు గర్వకారణమన్నారు. వందేళ్ల కింద ఏర్పడిన భారత కమ్యూనిస్టు పార్టీ నాడు భారత దేశ స్వాతంత్ర్యం, బ్రిటీష్, పోర్చుగీస్, ఫ్రెంచ్ వలసపాలకుల నుంచి ప్రజలకు విముక్తి కోసం పోరాటం చేసిందన్నారు. అలాగే తెలంగాణలో నిజాం రాచరిక, భూస్వామ్య వ్యవస్థలకు వ్యతిరేకంగా చారిత్రక సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిందని రాజా గుర్తు చేశారు. సభకు సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం స్వాగతం పలకగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్, పల్లా నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు ఉజ్జని రత్నాకర్ మల్లేపల్లి ఆదిరెడ్డి, మాజీ ఎంఎల్ ఉజ్జని యాదగిరిరావు, సిపిఐ యాద్రాది భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కార్యదర్శులు, ప్రజా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# జిల్లాలో తగ్గుముఖం పట్టిన నేరాలు

(మొదటి పేజీ తరువాయి..)

పోలీసు నిధుల నిర్వహణలో నేరాల నివారణలో ప్రజలు పౌరుల భాగస్వామ్యమై పోలీసులకు సహకరించారు అని ఎస్పీ తెలిపినారు.సూర్యాపేట జిల్లాలో 2023 సంవత్సరంతో పోలిస్తే 2024 సంవత్సరం నందు నేరాలు సమానంగా నమోదైనప్పటికీ కొంతమేర తగ్గుదల ఉన్నదని తెలిపారు. ఈ సంవత్సరం డయల్ 100 కు ఫోన్ కాల్ ద్వారా 34950 ఫిర్యాదులు రాగా సగటున 6 నిమిషాల్లో బాధితులకు పోలీసు సేవలు అందించాం అన్నారు. 2023 నందు 7244 కేసులు నమోదు కాగా 2024 సం.లో 7178 కేసు నమోదైనాయి అన్నారు. వీటిలో భౌతిక దాడులు 796 కేసులు, రోడ్డు ప్రమాదాలు 609 కేసులు, మహిళా సంబంధిత నేరాలు 557 కేసులు, మద్యం అక్రమ రవాణా అక్రమ అమ్మకాలు 434 కేసులు, దొంగతనాలు 536 కేసులు, వంచన మోసాలు 325 కేసులు, సైబర్ నేరాలు 205 కేసులు గా నమోదైనాయి అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త చట్టాలను జూలై నెల నుండి జిల్లాలో అమలు చేస్తున్నామని ఇప్పటివరకు కొత్త చట్టాల క్రింద 3513 కేసులు నమోదు చేశామని మొదటి కేసును గరిడేపల్లి పోలీస్ స్టేషన్ నందు నమోదు చేయడం జరిగిందని అన్నారు. సైబర్ మోసాలు పెరుగుతున్నాయని ఈ సంవత్సరం 1212 ఫిర్యాదు లాగా 2005 కేసులు నమోదు చేశామని సైబర్ మోసాల ద్వారా మోసానికి గురైన 7.83 కోట్ల రూపాయల నుండి సుమారు 40 లక్షల వరకు బాధితులకు రిఫండ్ చేశామని, 1.16 కోట్ల రూపాయలను బ్యాంక్ లలో హోల్డ్ చేయించాం అన్నారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ బాగా పెంచడం జరిగింది 38 గంజాయి కేసుల్లో 318 కేజీల గంజాయిని సీజ్ చేసి 135 మందిని జైలుకు పంపించాము గత సం.తో పోలిస్తే గంజాయి కేసుల్లో ఎక్కువ మందిని అరెస్టు చేశాం అన్నారు. ప్రజా పంపిణీకి చెందిన బియ్యం అక్రమ రవాణాకు సంబంధించి ఈ సంవత్సరం 178 కేసులు నమోదు చేసి 3200 క్వింటాల బియ్యం సీజ్ చేశాం. బియ్యం అక్రమ రావానాకు సంభందించి 2023 సంవత్సరం తో పోలిస్తే 2024 సం.లో 160 ఎక్కువగా శిదీలీ రైస్ కేసులు నమోదు చేసి 193 ఎక్కువగా బియ్యం సీజ్ చేశాం అన్నారు. 289 మందిని రిమాండ్ కు తరలించామని, ఇద్దరిపై శిదీ యాక్ట్ నమోదు చేశాం అన్నారు. ఇసుక అక్రమ రవాణాలో 522 కేసులు బుక్ చేసి 650 మందిని అరెస్ట్ చేశామన్నారు. గేమింగ్ యాక్ట్ సంబంధించి 54 కేసులు నమోదు చేసి 313 మందిని అరెస్ట్ చేశామన్నారు. ప్రతిరోజు వాహనాలు తనిఖీలు నిర్వహిస్తూ 236289 ఈ చాలా ను కేసులు నమోదు చేసి 7.53 కోట్ల రూపాయలు జరిమానా విధించడం జరిగినది. అలాగే వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకపోయినా డామేజ్ అయిన దానికి సంబంధించి 11321 కేసులు నమోదు చేసి 26 లక్షల 64 వేల రూపాయలు జరిమానా వేయించడం జరిగింది అన్నారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 12,940 మందిపై కేసులను నమోదు చేసి 66 లక్షల 97 వేల రూపాయలు జరిమానా విధించడం జరిగింది. జిల్లాలో గత సంవత్సరం 122 తీవ్రమైన నేరాలు నమోదు కాగా ఈ సంవత్సరం 36 పెరిగి 167 కేసులు నమోదయ్యాయి ఈ 166 కేసుల్లో కేసుల్లో 151 యొక్క కేసులు 90 శాతం చేదించి నేరాలకు పాల్పడిన వారిని రిమాండ్ కు తరలించామని తెలిపారు. దొంగతనాలకు సంబంధించి ఈ సంవత్సరం 536 కేసులు నమోదయాయని వీటిలో 63 కేసులు 338 కేసు సేదించి 45 2 కోట్ల 20 లక్షలు సొమ్ము రికవరీ చేశామన్నారు రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. వివిధ రూపాల్లో పోగొట్టుకున్నటువంటి మొబైల్స్ సంబంధించి 1780 ఫిర్యాదులు రాగా అందులో 1140 (65 ) మొబైల్స్ రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగింది. నేరాల్లో శిక్షల అమలకు సంబంధించి ఈ సంవత్సరం 1082 కేసులు వాదనకు రాగా 32 కేసుల్లో 24 మందికి జైలు శిక్షలు అమలు అయ్యాయి వీటిలో ఆరుగురికి జీవిత ఖైదు ఇద్దరికీ 15 సంవత్సరాల పైబడి శిక్ష, ఇద్దరికీ 10 సంవత్సరాల పైబడి శిక్ష, ఇద్దరికీ ఐదు సంవత్సరాల పైబడి శిక్ష, ఇద్దరికీ మూడు సంవత్సరాల పైబడి శిక్ష, ఇద్దరికీ ఒక సంవత్సరం పైబడి శిక్ష మరో ఎనిమిది మందికి సంవత్సరంలోపు శిక్షలు అమలు అయ్యాయి. కోర్టు మానిటరింగ్ లో సమన్వయంగా బాగా పనిచేస్తున్నామని తెలిపారు. లోక్ అదాలత్నందు 38298 పెట్టీ కేసులను పరిష్కరించామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు సంబంధించి గత సంవత్సరం 573 కేసుల్లో 257 మంది మరణించగా ఈ సంవత్సరం 609 కేసుల్లో 262 మంది మృత్యువాత పడ్డారు ఈ మృత్యువాత పడ్డ వారిలో 320 కేసుల్లో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురై 151 యొక్క మంది మృత్యువాత పడ్డారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని వీటి నివారణకు ప్రణాళిక పరంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ వివరించారు. మహిళా భద్రతకు సంబంధించి జిల్లాలో స్థానిక పోలీసులతో కలిసి షీ టీమ్స్, భరోసా సెంటర్స్ పనిచేస్తున్నాయని అన్నారు. ఈ సంవత్సరం షీ టీమ్స్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా 165 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని 2023 నందు షీ టీమ్స్ కి 141 ఫిర్యాదులు రాగా ఈ సంవత్సరం ఫిర్యాదులు తగ్గి 75 ఫిర్యాదులు వచ్చాయని 135 ఫ్యామిలీ కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. షీ టీం సిబ్బంది ప్రజల్లో తిరుగుతూ 98 పెట్టి కేసులను నమోదు చేశారని తెలిపారు. భరోసా సెంటర్ ద్వారా 132 మందికి కౌన్సిలింగ్ ఇచ్చి 81 కేసుల్లో వైద్య సదుపాయము అందించారు అన్నారు.ఆపరేషన్ ముస్కాన్ స్మైల్ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఫ్యాక్టరీలు ఇటుక బట్టీలు లేబర్ అడ్డాలు హోటల్స్ లాడ్జిలనుంది షాప్స్ నందు పనిచేస్తున్న 236 మంది బాలురులను 43 మంది బాలికలను సంరక్షించడం జరిగింది. మహిళా కేసులకు సంబంధించి గత సంవత్సరం 5503 కేసులు నమోదు కాక ఈ సంవత్సరం 557 కేసులు నమోదయ్యాయి హరాస్మెంట్ కేసులు అత్యాచారం కేసులు పెరిగినాయి. పోలీసు ప్రత్యేక చర్యల వల్ల ఈ సంవత్సరం ఈ టీజింగ్ కేసులు 18 శాతం తగ్గాయి అన్నారు.సమాజంలో గొడవలకు, నేరాలకు పాల్పడతారని ముందస్తుగా 344 కేసుల్లో 1888 మంది అనుమానితులను బైండోవర్ చేశామని తెలిపారు. సామాజిక అంశాలపై ప్రజలను చైతన్య పరుస్తూ గత సంవత్సరం పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో 240 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని 2024 సంవత్సరం నందు 360 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు

# ఎన్ఆర్ఈజీఎస్ పనులను సకాలంలో పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

అధికారులకు కలెక్టర్ సూచించారు ఎంజిఎన్ఆర్జిఎస్ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని మండల స్పెషల్ ఆఫీసర్లు సిసి రోడ్లు అంగన్వాడీ బిల్డింగులు గ్రామపంచాయతీ బిల్డింగులు స్కూల్ టాయిలెట్స్ కాటిల్ షర్ట్స్ రూఫ్ టాప్ రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ సోఫిట్లు వంటి పనులను తరచుగా మండల అధికారులతో రివ్యూ చేస్తూ దొరకగతిన పూర్తి చేయించాలని కలెక్టర్ ఆదేశించారు నర్సరీ నర్సరీలలో స్థానికంగా దొరికే విత్తనాలను సేకరించి మొక్కలను పెంచాలని ప్రతి మండల లో 50 రకాల కన్నా ఎక్కువ మొక్కలను పెట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు ఈత తాటి మునగ మొక్కలను అధికంగా పెంచాలని బిగ్ బిపివీలలో మునగ మొక్కలను ఎక్కువగా పెంచాలని రెవెన్యూ ప్లాంటేషన్ కొరకు అటవీ రకాలను పెంచాలని ఔషధ మొక్కలు పండ్ల మొక్కలు, పూల మొక్కలు ఎక్కువగా ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు మండలాల వారిగా ఎంపీడీవోలను ఎంపీడీవోలను ఏపీఓ లను ఎన్ఆర్ఈజీఎస్ మహిళా శక్తి ఉపాధి భరోసా పథకం, ఎన్ఆర్ఎం, నర్సరీలు, పొలాలకు వెళ్లే రోడ్లు పై ఇచ్చిన లక్ష్యాలను మండలాల వారీగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు లక్ష్యాల ప్రకారం పనుల లక్ష్యాలను పూర్తి చేయని మండలాధికారులపై కలెక్టర్ ఆసనం వ్యక్తం చేశారు గ్రామపంచాయతీలలో టాక్స్ కలెక్షన్ వేగవంతం చేయాలని గ్రామపంచాయతీ సెక్రటరీలు తమ పరిధిలో జరిగే సిసి రోడ్ల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, పనులను పర్యవేక్షిస్తూ ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని త్రాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు ముందస్తు ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు ఈ కోదాడ పరిధిలో 13 మండలాలలో డిపిఆర్ఈ పరిధిలోని 10 మండలాలలో సిసి రోడ్లు మరుగుదొడ్లు పంచాయతీ కార్యాలయాలు అంగన్వాడీ బిల్డింగుల పనుల పురోగతిని పరిశీలించి నివేదిక అందజేయాలని మండల అధికారులకు కలెక్టర్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు డియర్ అప్పారావు డిపిఓ నారాయణరెడ్డి ఈ ఈ పిఆర్ కోదాడ డివిజన్ వెంకటయ్య, డిపిఆర్ఈ కె. మాధవి, ఆర్డిఓ హుజూర్నగర్ శ్రీనివాస్, ఆర్డీవో కోదాడ సూర్యనారాయణ ,డిప్యూటీ సీఈఓ శిరీష, ఎంపీడీవోలు ఎంపీలు ఎంపీలు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కు పాల్పడిన నిందితుల అరెస్ట్

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 30*

హత్యాయత్నం కు పాల్పడిన ఐదుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన పోలీసులు, సోమవారం స్థానిక నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా నాగార్జునసాగర్ సర్కిల్ సీఐ బీసన్న మాట్లాడుతూ పెద్దవూర మండలం నయనవానికుంట గ్రామానికి చెందిన మేకల పవన్ తేదీ 23.12.2024 రోజున చింతల పాలెం గ్రామానికి చెందిన తనకు తెలిసిన వారి పంచాయతీ విషయంలో మాట్లాడడానికి హాలియా వెళ్ళినాడు.అదే పంచాయతీ అనుముల కొత్తపల్లి గ్రామానికి చెందిన మేకల సతీష్ అతని స్నేహి తులు, రామకృష్ణ, కృష్ణ, మోతమారి కోటేష్,కనకరాజు బ్రహ్మయ్య, మరియు దుగ్యాల మహేందర్,కొటేశ్ అను వారు కూడా అదే పంచాయతీ మాట్లాడడానికి వచ్చినారు.వారందరూ కలిసి హాలియాలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఆట్టి పంచాయతీ మాట్లాడుతుండగా మేక లపవన్ కు మరియు మేకల సతీష్ కు చిన్న గొడవ జరిగినది.ఆ పంచాయతీ అనతరం సాయం త్రం పవన్ తిరిగి పెద్దవూర కు వెళ్ళి పోయాడు.ఆ గొడవని మనసులో పెట్టుకున్న సతీష్ మరియు అతని స్నేహితులు అంతా కలిసి పవన్ పై ప్రతీకారం తీర్చు కోవాలని అదే రోజు సాయంత్రం వారు ముసలమ్మ చెట్టు వద్దకు ఒక కార్ లో కర్రలు మరియు బీరు సీసాలతో వచ్చి పవన్ కు ఫోన్ చేసి రెచ్చగొట్టే విధంగా మాట్లాడి అతనిని ముసల మ్మచెట్టు వద్దకు పవన్ చేరుకోగానే ముందస్తు పథకం ప్రకారం తెచ్చుకున్న కర్రలతో పవన్ పై దాడి చేసి విచక్షణ రహితంగా కొట్టినారు,దాంతో పవన్ కు తలకు,రెండు చేతులపై కాళ్లపై తీవ్ర



రక్త కావడంతో చుట్టుపక్కల వారు సమాచారం మేరకు పెద్దవూర ఎస్సై వీరబాబు,హుటా హుటిన అక్కడికి చేరుకున్నారు,బాధితుల ఫిర్యాదు మేరకు నిందితులను సమ్మక్క సారక్క వద్ద అదుపులోకి తీసు కోవడం జరిగిందని అన్నారు,నిందితులు మేకల సతీష్ ఆకనబోయిన రామ కృయిష్ణ, మద్దెల కొటేశ్, కనకరాజు,దుగ్యాల మహేందర్, వీరిని రిమాండ్ కు తరలిస్తున్నట్లు సీఐ తెలిపారు,ఇలాంటి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసు కుంటామని పేర్కొన్నారు,హత్యాయత్నం కు పాల్పడిన నిందితులను అరెస్ట్ చేసిన ఎస్సై వీరబాబుకు అభినందనలు తెలిపారు,ఈ కార్య క్రమంలో,స్థానిక విజయపురి టౌన్ ఎస్ఐ సంపత్ గౌడ్,పాల్గొన్నారు.

# విద్యార్థి పోరాటాల వేగు చుక్క...ఎస్ఎఫ్ఐ



*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 30:*

విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్కని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శి జగదీష్, కోరే రమేష్ లు అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ హాలియా మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ 1970లో డిసెంబర్ నెలలో ఎస్ఎఫ్ఐ కేరళ రాష్ట్రం లోని త్రివేంద్రంలో ఏర్ప డిందన్నారు. విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ పోరాటాలను కొనసాగిస్తూ ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘం గా అవతరించిందన్నారు. నాటి నుండి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఈ భారత దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు వెళు తుందన్నారు. దేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫల మయ్యాయని అన్నారు. ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడంలో విఫల మైందన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వం విద్య సమస్యలను బాగుచేయలన్నారు. లేదంటే దేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ను రానున్న ఎన్నికలలో విద్యార్థులే గద్దె దింపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వర్షిత్, నాగరాజ్ , కార్తిక్, సంతోష్, అనిల్, సంపత్, నరేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా దొంగల అరెస్టు

### తాళం వేసిన ఇండ్లపైనే గురి

### నిందితుల నుండి బంగారం, బండ్లు స్వాధీనం






**నార్కట్‌పల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త** తాళం వేసిన ఇండ్లపైనే గురి పెట్టి ఇంటి యజమానులు లేని సమయాన్ని గమనించి దొంగతనం చేయడమే పనిగా అనేక దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్‌జిల్లా దొంగలను నార్కట్‌పల్లి మండల పోలీసులు పక్కా సమాచారంతో మాటు వేసి పట్టు కున్నారు. సోమవారం పోటీస్‌స్టేషన్లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో డిఎస్‌పి కె.శివరాం రెడ్డి నిందితులకు సంబంధించిన వివరాలను తెలిపారు.వరుప చోరీల నేపథ్యంలో దొంగలను వెంటనే పట్టుకోవాలని ఎస్పీ శరత్ చంద్ర ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో వాహనాల తనిఖీ చేపట్టారు.నల్లగొండ నుండి చిట్యాల వైపు టిజి23టి0678 నంబర్ గల ఆటోలో వెళుతూ అనుమానాస్పదంగా అనిపించిన ఇద్దరు వ్యక్తులను ఆపి విచారించగా ఈ ఇద్దరు చోరీలకు పాల్పడుతున్నవారిగా గుర్తించి అరెస్టు చేశారు.ఏ1 సిరిగిరి సాయిబాబా అలియాస్ సాయికుమార్ తండ్రి పరశురాం వయసు 35, గ్యాస్ రిపేరింగ్ టెక్నీషియన్, పోతమయ్యగడ్డ, మోత్కూరు, యాదాద్రి భువనగిరికి చెందగా, ఏ2 సందరికారి సతీష్ తండ్రి నర్సయ్య, వయసు 38, ఆటో డ్రైవర్, పెద్ద బజార్ సిరిసిల్లకు చెందిన ఈ ఇద్దరు నిందితులలో సాయికుమార్ పట్టపగలు రెక్కీ చేసి తాళం వేసిన ఇండ్లలో వివిధ జిల్లాల్లో చోరీలకు పాల్పడినట్లు తెలిపారు.దొంగిలించిన సొమ్మును అమ్ముతూ గతంలో జైలుకు కూడా వెళ్ళాడని తెలిపారు.జైల్లో పరిచయమైన సతీష్‌తో కలిసి అక్టోబర్ 25న బెయిల్‌పై వచ్చి నార్కట్‌పల్లి పరిధిలోని యల్లారెడ్డిగూడెం, మాదవ యడవెల్లి, మోత్కూరు పిఎస్ పరిధిలో ఒక ఇంట్లో చోరీకి పాల్పడినట్లు తెలిపారు.కల్వకుర్తి పిఎస్ పరిధిలో ఒక ద్విచక్ర వాహనాన్ని దొంగిలించారు.మొత్తం నాలుగు కేసుల్లో 8.25 తులాల బంగారు ఆభరణాలు, టివిఎస్ విక్టర్ టిఎస్31-ఏ-3083, బజాజ్ ఆర్ఈ ఆటో టిజి23-టి-0678లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. తెలంగాణలో వివిధ ప్రాంతాలలో నల్గొండ, యాదాద్రి భువనగిరి, వరంగల్, జనగాం, కరీంనగర్, సిరిసిల్ల, సిదిపేట, మహబూబ్‌నగర్, కర్నూల్ జిల్లాల్లో దాదాపు 40 దొంగతనాల కేసులో నిందితుడుగా ఉన్న సాయికుమార్ జైలుకు వెళ్ళినా ప్రవర్తనలో మార్పుకారపోవడం,చెడు వ్యసనాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించాలనే ఆశతో అనుకున్న పథకం ప్రకారం ఇనుప రాడ్డుతో తాళం పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్నాడని డిఎస్పీ తెలిపారు.నిందులను పట్టుకోవడంలో నార్కట్‌పల్లి ఇంచార్జ్ సిఐ వెంకటయ్య ఆధ్వర్యంలో ఎస్సై క్రాంతి కుమార్, హెడ్ కానిస్టేబుల్ రాము, కానిస్టేబుల్ శివశంకర్, గిరిబాబు, తిరుమల్, సత్యనారాయణ, అఖిల్, మహేశ్, సాయికుమార్ తదితర సిబ్బంది చక్కని ప్రతిభ కనబరిచి నేరస్థులను అరెస్టు చేయడంలో చాకచక్యంగా వ్యవహించారని ఆయన అభినందించారు.

## నేరాలు-దారుణాలు

# లారీ ఢీకొని వృద్ధుడు మృతి

*మిర్యాలగూడ, డిసెంబర్ 30 ప్రభాతవార్త*

దామరచర్లలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ ఢీకొట్టడంతో ఇర్కిగూడెం గ్రామానికి చెందిన ఇరుగంటి అమర్నాథశాస్త్రీ (75)తీవ్ర గాయాలతో మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు కథనం మేరకు గ్రామంలో పౌరోహిత్యం నిర్వహించే మృతుడు భార్యతోకలిసి సరుకుల కోసం దామర చర్ల మండలకేంద్రానికి వచ్చి సెంటర్లో నార్కట్‌పల్లి-అద్దంకి రహదారి దాటుతుండగా గుంటూరు నుండిమిర్యాలగూడ వైపు వెళ్తున్న కంటైనర్ లారీ బలంగా ఢీకొట్టడంతో తీవ్రగాయాల పాలయ్యాడు. దీంతో స్థానికులు వెంటనే 108లో చికిత్స నిమిత్తంమిర్యాలగూడకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుమార్తె పుష్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ ఎస్.గోపయ్య తెలిపారు.

# హామీ ఇచ్చారు అమలు చేశారు

### ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 30** నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులకు సోమవారం ప్రిన్సిపల్ రాజశేఖర్ దుప్పట్లను అంద జేశారు ఇటీవల సాగర్ బీసీ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన సాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి విద్యార్థులకు దుప్పట్లను అందజేస్తామని హామీ ఇచ్చారు ఈ నేపథ్యంలో ఆయన సోమవారం స్కూల్ కి పంపించిన దుప్పట్లను ప్రిన్సిపల్ విద్యార్థులకు అందజేశారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు దుప్పట్లు అందజేసిన ఎమ్మెల్యేకు విద్యార్థుల సిబ్బంది తరపున కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఏటిపి గాయత్రి జూనియర్ కళాశాల ఏటిపి గాయత్రి, పీడీలు జ్యోతి అరుణ పిఈటి నరసింహ కాంగ్రెస్ నాయకులు నకరికంటి సైదులు తదితరులు పాల్గొన్నారు

# కేజీబీవీలో ఖాళీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

*నిడమనూరు ప్రభాతవార్త డిసెంబర్ 30*

నిడమనూరు మండల పరిధిలోని కస్తూర్బా విద్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులకు అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి లావూరి వెంకన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టుల్లో భాగంగా రాత్రి కాపలాదారు (మహిళ) ఒక పోస్టు స్వీపర్ ఒక పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రాత్రి కాపలాదారు ( మహిళ) పోస్ట్ కు పదవ తరగతి ఉత్తీర్ణులై 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాలలోపు ఉండడంతోపాటు స్థానిక మండల వాసి అయ్యి ఉండాలని తెలిపారు. స్వీపర్ పోస్ట్ కు ఏడవ తరగతి ఉత్తీర్ణులై 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల లోపు ఉండి స్థానిక మండల వాసి అయి ఉండాలని పేర్కొన్నారు.

# అందుబాటులో సరిపడ యూరియా

*నడిగూడెం, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

జిల్లా లో లో యాసంగి వరి పంటకు సరిపడా యూరియా అందు బాటులో ఉంచినట్లు వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు. జిల్లాలో 4.78 లక్షల ఎకరాల్లో వరి సాగు అంచనా వేశారు. యాసంగి పంటకు 40 మెట్రిక్ టన్నులు యూరియా అవసరం కాదా డిసెంబర్ జనవరి వరకు 20వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాదా ఇప్పటికీ 18 వేల మెట్రిక్ టన్నుల నిల్వలు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రైతులకు అందించేందుకు ఎనిమిది వేల మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వము నానో యూరియా, నానో డి ఏ పి అందుబాటులో ఉంచిందన్నారు. దీనిని పి చికారి చేయవచ్చు అన్నారు. సహకార సంఘాలు, ఆగ్రో సేవా కేంద్రాల్లో యూరియా ఎంఆర్పి కంటే తక్కువ ధరకే దొరుకుతుందన్నారు. యూరియా విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనలకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. సరిపడా యూరియా అందుబాటులో ఉందన్నారు.

# కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకం

**చైర్మన్ గా ఏపూరి తిరుపతమ్మ సుధీర్**
**16 మంది సభ్యుల నియామకం**
**మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన నూతన కమిటీ సభ్యులు**



**ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)** కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వము సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్, చైర్మన్ తో పాటు 16 మంది సభ్యులను నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రెండు సంవత్సరాల కాల పరిమితికి ఈ కమిటీ పని చేస్తుంది. చైర్మన్ గా నడిగూడెం కు చెందిన ఏపూరి తిరుపతమ్మ సుదీర్ ను నియమించారు. వైస్ చైర్మన్ గా షేక్ బషీర్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సభ్యులుగా చింతకుంట్ల సూర్యం, కాసర్ల కోటయ్య, తమ్మన బోయిన వీరబాబు, కె. శ్రీనివాసరావు, జొన్నలగడ్డ మని, రేపాని శ్రీను, మల్లు వెంకట్ రెడ్డి , బానోతు అమర్ సింగ్, దొంగల నాగ వేణు, పోలంపల్లి వెంకటేశ్వర్లు, పోతుగంటి అభిరామ్, కాంపల్లి నర్సిరెడ్డి లను సభ్యులుగా నియమించారు. వీరితోపాటు అనంతగిరి పిఏసిఎస్ చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, కోదాడ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, కోదాడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ సభ్యులుగా ఉంటారు. కొంతకాలంగా ఎదురుచూస్తున్న మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో తెరపడింది. ఏపూరి సుధీర్ తిరుపతమ్మ మొదటినుంచి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. పార్టీ పరమైన కార్యక్రమాల్లో ప్రజల సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతున్నారు. 2018 లో జరిగిన జెడ్పిటిసి ఎన్నికల్లో తిరుపతమ్మ ఓటమిపాలయ్యారు. అయినప్పటికీ పార్టీని నమ్ముకుని క్రియాశీలకంగా పని చేస్తూ ముందుకెళ్లారు. ఈ నేపథ్యంలో గుర్తించిన కాంగ్రెస్ అధిష్టానం చైర్మన్ పదవిని కట్టబెట్టింది. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డికి, ఎమ్మెల్యే నల్లమాద పద్మావతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పాలకవర్గ సభ్యులు కూడా వారికి కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తామని రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరము పాటుపడతామని చైర్మన్ తిరుపతమ్మ అన్నారు. నూతన కమిటీ నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం ప్రకటించారు. వారికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు.




## పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వ కృషి



**కోదాడ, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని కోదాడ పిఏసిఎస్ చైర్మన్ ఒరుగంటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణం లోని పిఎసిఎస్ కార్యాలయంలో సంఘ పరిధిలోని గ్రామాల రైతులకు పాడి గేదెల కొరకు ఎనిమిది మందికి 25 లక్షల రూపాయల 25వేల రూపాయల రుణాలు చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. వ్యవసాయ రుణాల తో పాటు పాడి పరిశ్రమను ప్రోత్సహించేందుకు తమ సంఘం నుండి అతి తక్కువ వడ్డీకే రైతులకు రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రెండు ఎకరాల పొలం ఉన్న రైతులకు నాటు కోళ్ల పెంపకం, గొర్రెలు కొనుగోలు చేసేందుకు 50 శాతం సబ్సిడీపై రుణాలు మంజూరు చేస్తున్నామని రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బుడిగం నరేష్, డైరెక్టర్లు గుండపునేని ప్రభాకర్ రావు, శెట్టి శ్రీనివాసరావు, వట్టే సీతారామయ్య గోబ్రా సీఈఓ మంద వెంకటేశ్వర్లు రైతులు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.1, 53,882 రికవరీకి ఆదేశాలు

**రూ.51, 000 జరిమానా**
**ప్రజా వేదికలో వెల్లడైన అవకతవకలు**




**నడిగూడెం, డిసెంబర్ 30, ప్రభాతవార్త** 2023,24 సంవత్సరానికి గాను నడిగూడెం మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో చేపట్టి పూర్తిచేసిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక పనులకు సంబంధించి సోమవారము స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. సామాజిక తనిఖీలు పేర్కొన్న అంశాలను ప్రజావేదికలో చదివి వినిపించారు. పనులకు సంబంధించి పలు అవకతవకలు చోటు చేసుకున్నట్లు వెల్లడయింది. ఈ మేరకు అధికారులు పూర్తి వివరాలను ప్రజా వేదిక లో వివరించారు. మాస్టర్స్ లో సక్రమంగా కూలీల పేర్లు, పనులకు సంబంధించి వివరాలను నమోదు చేయకపోవడం, వేతనాల చెల్లింపులో అవకతవకలు చోటు చేసుకోవడం, చెల్లించాల్సిన దానికంటే ఎక్కువగా వేతనాలు చెల్లించటం తదితర అంశాలు బహిర్గతమయ్యాయి. రూ.1, 53,882 రూపాయలను రికవరీ చేయాలని అధికారులు ఆదేశించారు. ఏ ఏ గ్రామంలో ఎంత రికవరీ చేయాలో మండల పరిషత్ అధికారులకు సూచించారు. అదేవిధంగా 51,000 రూపాయలు జరిమానా కూడా విధించారు. పనులు చేసేటప్పుడు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని జాబ్ కార్డులు కలిగిన కూలీల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని అధికారులు ఉపాధి సిబ్బందికి సూచనలు చేశారు. ఏపీడి శిరీష, ఏపీఎం ఆషారాణి, అంబుడ్స్ మెన్ వై. లింగారెడ్డి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ సూచించిన పనులు మాత్రమే చేపట్టాలన్నారు. సంవత్సర కాలంలో చేపట్టి పూర్తి చేసిన పనులపై పకడ్బందీగా ప్రజావేదిక నిర్వహించి లోపాలను సవరించి రికవరీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఉపాధి సిబ్బంది పలువురికి జరిమాన కూడా విధించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పి సాంబశివ చారి, సురేష్, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, ఎంపీ ఓ విజయ్ కుమారి, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలను వృధా కానివ్వం

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్,**

**అనంతగిరి డిసెంబర్ 30 ప్రభాత వార్త :** ప్రజా ఉద్యమాలే సీపీఐకి ఆయుధమని, మనిషిని మనిషి దోపిడి చెయ్యని సమసమాజ నిర్మాణంకోసం ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటివరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుదూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పిందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు.మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమరవీరుల స్మారక స్థూప ఆవిర్భవ కార్యక్రమానికి గన్న చంద్రశేఖర్, బెజవాడ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై స్థూపాన్ని ఆవిష్కరించారు.అనంతరం అమరవీరులకు నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి ఆశయ సాధనకు కృషి చేస్తామని నినాదాలను ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మిక, కర్షక, ప్రజల కోసం, ప్రజా హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేసే సత్తా కమ్యూనిస్టులకే ఉంది అన్నారు.దేశ స్వాతంత్ర్య కోసం, పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర ఉద్యమాలతో ప్రజా చైతన్యాన్ని రగిలించిన పార్టీ సిపిఐ ఎన్నో త్యాగాలు చేస్తూ బ్రిటీష్ కాలం నుండి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండేందుకు ఏర్పడిందని స్పష్టం చేశారు.అప్పటి రజాకార్ల, భూస్వాముల, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి దొరలను, దేశ్ముఖ్లను తరిమికొట్టి లక్షలాది ఎకరాల భూమిని పంచి బాంచన్ దొర నీకాల్మొకుత అని బతికే బడుగు బలహీన జీవులు బందూకులు పట్టించి గెరిల్లా రైతాంగ పోరాటం నడిపించిన చరిత్ర సీపీఐదన్నారు.అధికారం ఉన్నా లేకున్నా ప్రజా హక్కుల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమిస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. అనంతరము బద్దం కృష్ణారెడ్డి మాట్లాడుతూ 100 ఏండ్ల సుధీర్ఘ ప్రస్తానంలో సిపిఐ నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాలతో ప్రజలకు, కార్మికవర్గానికి అనేక హక్కులు, సౌకర్యాలు సాధించి పెట్టిట్టామని,ఎందరో అమరవీరులు నేలకొరిగారని,మరెందరో ప్రజలకోసం తమ జీవితాలను త్యాగం చేశారని వారి ఆశయాలను సాధించేందుకు పార్టీ శ్రేణులు అనునిత్యం శ్రమించాలని కోరారు.ఉద్యమాలు నిర్వహించి నిర్మాణపరంగా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసే విషయంలో ప్రతి కార్యకర్త కృషిమరువలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న ఉద్యోగుల దీక్షలు... స్తంభించిన పనులు

*నడిగూడెం, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన దీక్షలు 20 రోజులకు చేరింది. వేతనాలను పెంచాలని, సర్వీస్ క్రమబద్ధీకరించాలని తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ సమ్మె బాట పట్టారు. ప్రభుత్వము నేటికీ స్పందించక పోవడంతో విద్యాశాఖ కార్యాలయాల్లో పనులు స్తంభించి పోయాయి. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో విద్యాబోధన నిలిచి పోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపద్యంలో 20 రోజులుగా దీక్షలు చేపట్టడంతో విద్యాబోధన నిలిచి సిలబస్ వెనకబడింది. దీంతో విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉంది. ఒకవైపు విద్యాశాఖ కార్యాలయాల్లో పనులు స్తంభించగా మరోవైపు కేజీబీవీలో విద్యాబోధన నిలిచింది. వారు చేస్తున్న దీక్షలకు వివిధ పార్టీల నాయకులు సంఘీభావం తెలుపుతున్నారు. జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన దీక్షలు చేపట్టిన సంగతి తెలిసిందే. ప్రభుత్వము తమ సమస్యలను పట్టించుకోకపోవడంతో ఆందోళన ఉదృతం చేశామని ఉద్యోగులు అంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను మండల విద్యా వనరుల కేంద్రాల్లో నియమిస్తూ సోమవారము విద్యాశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. నియమించిన ఉపాధ్యాయులు కార్యాలయాల్లో పనులు నిర్వహించాల్సి ఉంటుంది. అదేవిధంగా కేజీబీవీ లో కూడా విద్యాబోధనకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులను నియమిస్తున్నారు. ప్రభుత్వము పట్టింపులకు పోకుండా ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు మంత్రి రాజీనామా చేయాలి

**మునగాల డిసెంబర్ 30 ప్రభాతవార్త** పార్లమెంటు సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ ను అవమానిస్తూ ఎగతాళి చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని సిపిఎం పార్టీ మునగాల మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు డిమాండ్ చేశారు. సోమవారం మునగాల మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమం సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా హోం శాఖ కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడిన తీరు ఒంటినిండా మనువాదం భావాలను నింపుకొని అంబేద్కర్ను అవమాన కరంగా మాట్లాడడం ఈ దేశ ప్రజల ఆత్మగౌరాణి కించవ రచడమేనని అన్నారు ప్రపంచ దేశాలు మరియు ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు అంబేద్కర్ ని కీర్తిస్తుంటే మన దేశ పాలకులు మాత్రం ఇలా అవమానిస్తూ మాట్లాడటం సరి అయినది కాదని అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా, జూలకంటి విజయలక్ష్మి, మండల కమిటీ సభ్యులు దేశి రెడ్డి స్టాలిన్ రెడ్డి, వెంకటాద్రి, మల్లారెడ్డి, సైదులు, కిన్నెర వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

చేపూరి కార్తీక్

**కొండమల్లేపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కొండమల్లేపల్లి శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ఎబివిపి సమావేశం నిర్వహించిన సందర్భంగా ఎబివిపి విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ విద్యార్థులను నిరుద్యోగ యువతను ఆదు కుంటామని ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాశాఖను ఏమాత్రం పట్టించుకోవడం లేదని కనీసం విద్యా శాఖకు మంత్రిని నియమించక పోవడం బాధాకరం అని పేద విద్యార్థుల జీవితాలతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో విద్య వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టిస్తే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యాశాఖను అలాగే కొనసాగించి విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఏబీవీపీ కొండమల్లేపల్లి పట్టణ కార్యదర్శి చేపూరి కార్తీక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా ఉన్న రాష్ట్రం నేడు పాలకుల స్వార్థపూరిత ఆలోచనల వల్ల ఆర్థిక సంక్షోభంతో సతమతమవు తుందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ హాస్టల్లు సమస్యల కుంపటిలా మారాయన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఏబీవీపీ నిర్మాణా త్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ, విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. సిద్దిపేట పట్టణంలో జరిగిన 43వ రాష్ట్ర మహాసభల్లో మూడు తీర్మానాలు. ఆమోదించామన్నారు. మహాసభల్లో ఆమోదించిన



విద్యారంగ సమస్యల తీర్మానాలను ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. విద్యార్థి, నిరుద్యోగులు కేసీఆర్ ప్ర భుత్వాన్ని గద్దెదించి కాంగ్రెస్ ని గద్దెనెక్కిస్తే కాంగ్రెస్ కూడా అదే బాటలో పరిపాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. ఇతర రాష్ట్రాల్లో విద్యకు 14శాతం నిధులు కేటాయిస్తే, తెలంగాణలో విద్యకు 6 శాతం నిధులు కేటాయించడం సరికాదన్నారు. గురుకులలో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో చనిపోతున్నా ప్రభుత్వం నిమ్మకు నిరేత్తినట్లు వ్యవ హరిస్తుందని మండిపడ్డారు. ఏబీవీపీ నినాదం ఇస్తే ఆచరిస్తోందని, ఎక్కడ విద్యార్థులకు సమస్యలు తలెత్తినా అక్కడ ఏబీవీపీ పోరాటం చేస్తుందన్నారు. ప్రభుత్వ వైఖరి ఇలాగే కొనసాగితే కాంగ్రెస్ ప్రభుత్వా న్ని గద్దెదించే వరకు అన్ని వర్గాల ప్రజలకు ఏబీవీపీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో నల్లగొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్, అభి చరణ్, పాండు రామ్, పవన్, సన్నీ అరవింద్ పాల్గొన్నారు

# విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ

*కొండమల్లెపల్లి ప్రభాత వార్త డిసెంబర్ 30*

అని దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్ నాయక్ బుడిగ వెంకటేష్ అన్నారు. సోమవారం రోజున ఎస్ఎఫ్ఐ ఒకేష నల్ జూనియర్ కళాశాల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్ నాయక్ బుడిగ వెంకటేష్ హాజరై స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం అనే నినాదంతో ఉన్న జెండాను డివిజన్ అధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్ ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ 1970లో డిసెంబర్ నెలలో ఎస్ఎఫ్ఐ కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలో ఏర్పడిందన్నారు విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ పోరాటాలను కొనసాగిస్తూ ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘం గా అవతరించిందన్నారు నాటి నుండి నేట ి వరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఈ భారత దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు వెళుతుంద న్నారు దేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్క రించడంలో పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు. ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్క రించడంలో విఫల మైందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్స రం నర దగ్గరికి వస్తున్న కూడా ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం




సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్య సమస్యలను బాగుచేయలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో ముఖ్య భూమిక పోషించిన పేద మధ్యతరగతి విద్యార్థులకు గత బి ఆర్ యస్ ప్రభుత్వం స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడిందిన్నారు. కావునా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పేద మధ్యతరగతి విద్యార్థుల పక్షాన నిలబడి వారి చదువులు ముందు పోవాలంటే గత పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మార్పు కావాలి కాంగ్రెస్ రావాలని చెప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తన వద్దనే వుంచుకున్న విద్యాశాఖ ను పటిష్టం చేయడానికి ఎవరి మీద నమ్మకం లేక నావద్దనే వుంచుకున్నాను చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్ కు ఇంటర్, డిగ్రీ, పిజి, బిటెక్ ఇతర కోర్సుల కళాశాలలో చదివే విద్యార్థుల గోడు ప్రభుత్వాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు ముందు పోవాలంటే ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలో చదువుకునే ప్రతి విద్యార్థి కీ ళిగినీ, లీగినీ పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేస్తే విద్యార్థుల జీవితాలతో వెలుగులు నిండుతాయి అని అన్నారు. లేదంటే దేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను రానున్న ఎన్నికలలో విద్యార్థులే గద్దె దింపుతారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు ఇద్ది రాములు, కొర్ర దినేష్, రామావత్ శరత్, రోహిత్ గదేపాక పూజ మంజుల నందిని సరస్వతీ చరణ్ వెంకటేష్ మహేష్ మల్లేష్ రాహుల్ సందీప్ రాజ్ కుమార్ లయ అనూష ప్రవళిక రవళి రమ్య తదితరులు పాల్గొన్నారు

# ఆశా వర్కర్ల బహిరంగసభను జయప్రదం చేయాలి

*కట్టంగూర్, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

ఆశ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి ఈ నెల 31వ తేదీన జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు విజ్ఞప్తిచేశారు. ఈమేరకు సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో కార్యాలయంలో మండల విద్యాధికారునికి ఆశ వర్కర్లతో కలిసి వినతిపత్రం మండల వైద్యాధికారిని డాక్టర్ శ్వేతకు అందజేశారు. ఈ సందర్భంగా పెంజర్ల సైదులు మాట్లాడుతూ ఆశా వర్కర్లు రాష్ట్ర వ్యాప్తంగా ఎదుర్కొంటున్న సమస్యలపై డిసెంబర్ 15 నుండి 30వ తేదీ వరకూ బస్సు జాత ద్వారా పర్యటించి సమస్యలు తెలుసుకొని ఈనెల 31 న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ దగ్గర రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్ల బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశాలను వెట్టి చేయించు కుంటుందని, పెరిగిన ధరలక నుగుణంగా వేతనాలు పెంచాలని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసులు మాత్రం అమలు చేయలేదని దీనివల్ల తెలంగాణలతోపాటు దేశవ్యాప్తంగా 10 లక్షల మంది ఆశలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నా యని వీటికి వ్యతిరేకంగా నిర్వహించే ఆశ వర్కర్ల బస్సు జాత డిసెంబర్ 31న హైదరాబాద్ ఇందిరాపార్కు దగ్గర జరిగే ముగింపు బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆశా జిల్లా కార్యదర్శి తవిటి వెంకటమ్మ, చెవుగోని ధనలక్ష్మి, బి. రేణుక, చెరుకు జానకి, గాజుల శ్రీదేవి, లీ.సునీతా, ళి.రజిత, కె.రేణుక తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు అభినందనీయం

మండల విద్యాధికారి అంబటి అంజయ్య



**కట్టంగూర్, డిసెంబర్ 30, ప్రభాతవార్త** లయన్స్ క్లబ్ సేవా కార్య క్రమాలు ఎంతో అభినందనీయమని కట్టంగూరు మండల విద్యాధికారి అంబటి అంజయ్య పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ నందు లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ, ఇతర దాతల సహకారంతో నిర్మించిన గ్రంథాలయ గదిని లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ వారితో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. లయన్ అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాఠశాల జానకిరెడ్డి, మండల మాజీ విద్యాధికారి బీరం మోహన్ రెడ్డి, ఊరుకొండ ప్రభాకర్ రెడ్డి, అలుగుబెల్లి పాపిరెడ్డి, గడ్డం ప్రదీప్ కుమార్, యారాల ప్రభాకర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మండల మాజీ ఎంఈఓ బీరం మోహన్ రెడ్డి పరీక్ష మెటీరియల్ అందించారు. లయన్స్ క్లబ్ మెంబర్స్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను విద్యార్థులకు అప్పగించారు. పాఠశాలకు అవసరమైన పది బెంచీలను సుమారు రూ.50 వేల ఖర్చుతో అందిస్తామని లయన్స్ క్లబ్ మెంబర్స్ తెలిపారు. రిపేర్ లో ఉన్న బెంచీలను రిపేర్ చేపిస్తామని కూడా హామీ ఇచ్చారు.

# హోంశాఖ మంత్రి అమిత్ షా ని బర్తరఫ్ చేయాలి

*నడిగూడెం, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

నడిగూడెం మండల కేంద్రంలో సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మీద రాజ్యసభలో మాట్లాడిన మాటలకు సిపిఎం నడిగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తూ సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర మంత్రివర్గం నుండి అమీషాను భర్తను చేయాలని అన్నారు రాజ్యసభ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ రసించి పొందుపరిచి అమలు చేసిన రాజ్యసభలో నిలబడి అంబేద్కర్ ని అవమాన పరచడం రాజ్యాంగాన్ని మారుస్తామని చెప్పింది నిజమని రుజువయింది అన్నారు. పెట్టుబడిదారులకు పారిశ్రామిక వేతలకు అనుకూలమైన రాజ్యాంగాన్ని తీసుకురావడం కోసం హిందుత్వ ఎజెండా అని దీన్ని కమ్యూనిస్టులుగా మేము ఎదుర్కొని నిలబడతామని, బీసీలు ఎస్సీలు, ఎస్టీలు ముస్లిం మైనార్టీ వర్గాలు తాము చేసే పోరాటంలో పాల్గొనాలని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు అసంబద్ధంగా ఉన్నాయని, భారత రాజ్యాంగ నిర్మాత గౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపించారు. అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పడంతో పాటు తన పదవికి రాజీనామా చేయాలని బెల్లంకొండ సత్యనారాయణ డిమాండ్ చేశారు. నిరసనలో కార్యక్రమం లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు, కొరట్ల శ్రీను, కాసాని కిషోర్, మల్లె వెంకన్న, ముసుకు వీరస్వామి, సిక్కుల ఉపేందర్, నాగభూషణం, నరసయ్య, గోవర్ధన్, అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.






# మండల సమాఖ్య సిసిపై చర్యలు తీసుకోవాలి

...మండల కాంగ్రెస్ నాయకులు మాతంగి నవీన్

***మర్రిగూడ,డిసెంబర్30,ప్రభాతవార్త:***

వెలుగు మండల సమాఖ్యలో పని చేస్తున్న సిసి నేనావత్ కిషన్‌నాయక్ అనేక అక్రమాలకు పాల్పడుతున్నాడని,అతనిపై చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ నాయకులు మాతంగి నవీన్ సోమవారం ఎంపిడివో కార్యాలయంలో సూరించడోఎం యాకూబ్‌కు, ఏపిఎం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖుదాబక్షుపల్లి క్లస్టర్‌లో గత 10సంవత్సరాలుగా ఒకే చోట పని చేస్తూ మహిళా సంఘ సభ్యుల ద్వారా లోన్లు ఇప్పిస్తూ,వారినుండి అక్రమ వసూళ్లకు పాల్పడు తున్నాడని ఆరోపించారు.నాలుగు సంఘబంధాల సభ్యులకు లోన్లు బ్యాంకుల ద్వారా లోన్లు ఇప్పిస్తూ సిసి కిషన్ నాయక్ అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నాడని,ఒక్కో సంఘానికి 10 లక్షలరూపాయల లోన్‌కు రూ.10వేల చొప్పున వసూళ్లకు పాల్పడటమే కాకుండా సంఘం ఏజెంట్ వద్దనుంచి 2వేల రూపాయలను తీసుకుంటున్నారని తెలిపారు.అంతేకాకుండా లోన్‌కోసం ఆన్‌లైన్ అప్లై పేరుతో సంఘ సభ్యురాలికి లక్ష లోన్‌కు 1వెయ్యి రూపాయలను ,కొత్త సంఘం ఆన్‌లైన్ చేయడానికి రూ.2వేలు,అదేవిధంగా విబికెల వద్ద అక్రమంగా ప్రతి పనికి డబ్బులు వసూలు చేస్తున్న కిషన్ నాయక్‌పై సమగ్ర విచారణ జరిపి అతనిపై చర్యలుతీసుకోవాలని, విధులనుండి తొలగించాలని ,మహిళలకు న్యాయం చేయాలని ఆయన అధికారులను కోరారు.ఈ విషయంపై జిల్లా అధికారులకు సైతం వినతి పత్రం అందజేయనున్నట్లు నవీన్ తెలిపారు.





# ఆర్‌ఆర్‌ఆర్ మహమ్మారి మాకొద్దు... మమ్మల్ని చంపొద్దు సారూ.....

..మేటిచందాపురం రైతుల మొర



***మర్రిగూడ,డిసెంబర్30,ప్రభాతవార్త:***

మహమ్మారి త్రిబుల్ ఆర్ పథకం మా గ్రామ శివారులో రావద్దని,మమ్మల్ని చంపొద్దని తరతరాలుగా నమ్ముకుని భూములు దున్నుకుని బతుకు తున్నామని మేటిచందాపురం రైతులు సోమవారం మర్రిగూడ తహసీల్దార్ ఎదట మొరపెట్టుకున్నారు.ఇప్పటికే పొరుగు గ్రామమైన శివన్నగూడ ప్రాజెక్టు పరిధిలోని పలు గ్రామాల ప్రజలు భూములు,ఇండ్లు కోల్పోయిన దుస్థితిని కళ్లారా చూస్తున్నామని, కనుక ఎట్టి పరిస్థితుల్లోనూ తమ గ్రామంలోగుండా త్రిపులార్ రావద్దని మేటి చందాపురం గ్రామానికి చెందిన సత్తయ్య, ధనమ్మతో సహా పలువురు రైతులు తహసీల్దార్ ముందు ఆంధోళన చెందారు. మర్రిగూడ తహసీల్దార్ శ్రీనివాసులు స్పందించి రైతులకు మనోధైర్యాన్ని నింపారు.ఇప్పటివరకు అధికారికంగాకానీ ,ప్రభుత్వ పరంగాగాని ఎలాంటి ప్రకటనలుగాని,సూచనగానీ కార్యాలయానికి అందలేదని ,ఇందులో భాగంగా రైతులు ధైర్యంతో ఉండాలని ఆయన సూచించారు.వాట్సప్‌లలో,సోషల్ మీడియాలో వినిపిస్తున్న ఆర్‌ఆర్‌ఆర్‌పై వస్తున్న అపోహలను నిరాధార ప్రకటనలను నమ్మవద్దని ఆయన రైతులకు వివరించి సముదాయించి పంపించారు. ఈ కార్యక్రమంలో సర్వేనెంబర్ 426,423లో గల రైతులు వనం యాదగిరి, నర్సిరెడ్డి, అంజయ్య, లక్ష్మయ్య, వెంకటేశు, యాదయ్య,స్వామి ,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో మర్రిగూడ మండలం వెనుకబాటు

***మర్రిగూడ,డిసెంబర్30,ప్రభాతవార్త:***



ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా మర్రిగూడ మండలం వెనుకబాటుకు గురైందని సమగ్ర సమాచారం.గ్రామ పంచాయతీ కార్యదర్శులు సహ కరించక పోవడం, అదేవిధంగా ప్రజా పాలన ధరఖాస్తుదారులు అందు బాటులో లేకపోవడంతో సర్వే సిబ్బంది సతమత మవుతున్నారు. ముఖ్యంగా మొదటగా శివన్నగూడ గ్రామ పంచాయతీ ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో మండలంలో ప్రధానంగా ఉందని, అదేవిధంగా రామిరెడ్డిపల్లి రెండవ దశలో వెనుకబాటుకు గురైందని చెప్పకనే చెప్పవచ్చు.అయితే మండలంలో గ్రామ పంచాయతీలో కార్యి దర్శులు దీర్ఘకాలిక సెలవుల్లో వెళ్లడం,అదేవిధంగా ఇండ్ల ధరఖాస్తుదారులు, పైగా లబ్దిదారులుగా పేర్కొన్నవారు కింది స్థాయి సిబ్బంది సర్వేలో భాగంగా అందు బాటులో లేకపోవడంతో ఇప్పటివరకు 82.56శాతం నమోదు అయినట్లు మర్రిగూడ తహసీల్దార్ బి.శ్రీనివాసులు స్థానిక విలేకరులతో సోమవారం తెలిపారు. ఏదిఏమైనా ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం నేటితో సర్వే గడువు ముగుస్తున్నందున సంబందిత అధికారులు, ధరఖాస్తుదారులు సకాలంలో స్పందించాలని జిల్లా సంబందిత అధికారులు సీరియస్‌గా ఆదేశాలు జారీ చేసినట్లు సమగ్ర సమాచారం.

# అడ్డుగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్, కంపచెట్లను వెంటనే తొలగించాలి

...ప్రమాదాలు జరుగకుండా చూడాలి

***చండూరు రూరల్,డిసెంబర్30,ప్రభాతవార్త:***





మండలంలోని దోనిపాముల నుండి నెర్మటకు వెళ్లే దారిలో ముత్యాలమ్మ చెరువు కట్టకింది ట్రాన్స్‌ఫార్మర్ రోడ్డుకు అడ్డంగా ఉండటంతో పలు ప్రమాదాలకు నిలయంగా మారింది.ట్రాన్స్‌ఫార్మర్‌ను పక్కకు మార్చి, రోడ్డుకు అడ్డుగా పెరిగిన కంపచెట్లను,పిచ్చి మొక్కలను తొలగించి వాహన చోధకు లను, ప్రయాణికులను పలు యాక్సిడెంట్‌లకు గురికాకుండా చూడాలని నెర్మట ప్రజలు ఆవేధన వ్యక్తం చేశారు.రోడ్డు ప్రయాణానికి అడ్డంకిగా మారిన పిచ్చిమొక్కలను వెంటనే తొలగించి కట్టకు మలుపు దగ్గరలోని ప్రాంతంలో ప్రమాదకరంగా మూలమలుపు ఉందని, మూలమలుపు వద్ద కంపచెట్లు, మొక్కలు సిసిరోడ్డుని కప్పివేయడంతో ఎదురుగా వచ్చే వాహనాన్ని గుర్తించలేక ఇటీవల పలు యాక్సిడెంట్‌లు జరిగాయాని తెలిపారు.వెంటనే ఇట్టి రోడ్డు మార్గాన్ని ఇరువైపులా వైశాల్యం మేరకు రోడ్డు విస్తరణ చర్యలు చేపట్టి ప్రమాదాలను నివారించాలని ఉన్నతాధికారులను కోరుతున్నట్లు నెర్మట గ్రామ రైతుసహకార సంఘం మాజి బ్యాంకు డైరెక్టర్ బాణాల నర్సింహారెడ్డి,మాజి ఉప సర్పంచ్ దాసరి ఆంజనేయులు,నారపాక పెద్ద ముత్తయ్య, నారపాక ఆంజనేయులు,శివలింగం,గుంటోజు కిషోర్,కిషోర్, తదితరులు ఒక ప్రకటనలో తెలిపారు.

# శాంతియుత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

..ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి

**మర్రిగూడ,డిసెంబర్30,ప్రభాతవార్త:**



నూతన సంవత్సరం సందర్భంగా డిసెంబర్ 31న నిర్వహించుకునే వేడుకలను ప్రజలు,యువత శాంతి యుతంగా నిర్వహించుకోవాలని మర్రిగూడ ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి సోమవారం ఒక ప్రకటనద్వారా అన్నారు. ప్రజలు, యువత ప్రమాదా లకు దూరంగా ఉంటూ పోలీసువారి సూచనలు పాటించాలని,ఇతరుల మనో భావాలు దెబ్బతీసేవిదంగా ప్రవర్తించ వద్దని అన్నారు.మద్యం దుకాణాలు,బార్స్,రెస్టారెంట్లు ప్రభుత్వం అనుమతిమేరకు సమయపాలన పాటించాలని అన్నారు.31వ తేదీ రాత్రి 10 గంటలనుండి స్పెషల్ డ్రంక్‌డ్రైవ్ నిర్వహిస్తామని,నిబంధనలకు వ్యతిరేకంగా మద్యం సేవించి డ్రైవింగ్ చేసినా,ఆరుబయటమద్యం సేవించినా,మహిళలను వేధింపులకు గురి చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. పోలీసువారి సూచనలు పాటిస్తున్న నూతనసంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ అన్నారు.

# యరగండ్లపల్లిని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

..కాంగ్రెస్‌పార్టీ యువ నాయకుడు నరసింహారెడ్డి

***మర్రిగూడ,డిసెంబర్30,ప్రభాతవార్త:***

మర్రిగూడ మండలంలోని యరగండ్లపల్లిని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని కాంగ్రెస్‌పార్టీ యువ నాయకుడు పులిమామిడి నరసింహారెడ్డి అన్నారు. సోమవారం యరగండ్లపల్లి గ్రామంలోని ప్రధాన కూడల్లో ,దేవాలయం ఆవరణలో 60 సిమెంట్ బెంచీలను ఆయన తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇంకా ఎన్నో సేవాకార్యక్రమాలు చేయడమే కాకుండా యువతను వివిద రంగాల్లో ప్రోత్సహించడమే తన లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తానని వెల్లడించారు. గ్రామస్తుల సూచనల మేరకు సిమెంటు కుర్చీలు అరేంజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్,మాజి సర్పంచ్ కాకులవరం అశోక్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాడెం వెంకటయ్య,మార్కెట్ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్‌గౌడ్,కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు ఇబ్రామ్,ఏడుదొడ్ల కృష్ణారెడ్డి, మామిడి అంజయ్య,పోలాగొని అబ్బయ్య,మాడెం జంగయ్య, నిమ్మరసు రమేష్,,చిలువేరు యాదయ్య, మామిడి వెంకటయ్య,నకరగోని కొండల్, గ్యార వెంకటేష్,బచ్చనగోని లింగం,వల్లంల శ్రీశైలం,యరగండ్లపల్లి కాంగ్రెస్‌పార్టీ నాయకులు,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి అనుముల మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నిక

***హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 30:***

ఉమ్మడి అనుముల, తిరుమలగిరి (సాగర్ ) మండలాల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం హాలియాలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా గుండెబోయిన నాగరాజు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా సంజీవరెడ్డి, కోశాధికారిగా ఎడవెల్లి గురవయ్య, వివిధ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు పసుపులేటి కృష్ణ హాజరై మాట్లాడుతూ ఎన్నికైన నూతన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారులు చవ్వ వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నడ్డి మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు మరియు మండల ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వరుని వైభవంగా సప్త హారతులు

*మెళ్లచెరువు డిసెంబర్ 30 (ప్రభాతవార్త)*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా సప్త హారతులు, 15వ తిరుప్పావై పాశురపఠనములు, పారాయణములు, సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, అమ్మవార్లకు అష్టోత్తర శతనామ కుంకుమార్చనలు, దైవనామ స్మరణ భజన లు, పల్లకీ సేవలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక శ్రీరామ మందిరంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి , భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, రేవూరులో వేంచేసియున్న శ్రీరుక్మిణి, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, కందిబం డలో వేంచేసియున్న శ్రీభూనీళ సమేత శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయం లో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలు



ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వహణ అధికారులు గుజ్జుల కొండారెడ్డి, నాగెండ్ల శంభిరెడ్డి, ఆలయాల అర్చకు లు నరగిరినాధుని రంగభట్టరాచార్యు ల్యు, తరుణ్‌దత్, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భా నుకిరణ్‌శర్మ, నల్లాన్‌చ క్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, వేదాంతం వరప్రసాదాచార్యులు, తిరునగరు వెంకట కేశవాచార్యులు, శ్రీని వాసాచార్యులు, లక్ష్మీనర్సింహాచార్యు ల్యు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, బొర్రా రాజగోపాలంతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారునికి బ్రీత్ ఎనలైజర్ పరీక్ష చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

### ఆలేరు లో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు

*...ఆలేరు డిసెంబర్ 30 (ప్రభాతవార్త)*

ఆలేరు పట్టణంలో సోమవారం రాత్రి యాదగిరిగుట్ట సర్కిల్ ట్రాఫిక్ పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఏడుగురిపై కేసులు నమోదు చేశారు. ఇందులో ఆరుగురు ద్విచక్ర వాహనదారులు కాగా, ఒక్కరు కారును నడుపుతున్న వారున్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా రహదారిపై ఇష్టారాజ్యంగా తోపుడు బండ్లను నిర్వహిస్తున్న పదిమందికి జరిమానాలు విధించారు. రహదారుల



పక్కన ఫుట్పాత్లను ఆక్రమించి రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్న వారిని గుర్తించి మొదటి హెచ్చరికగా కౌన్సిలింగ్ ఇచ్చారు. ట్రాఫిక్ సీఐ వై. క్రిష్ణ పర్యవేక్షణలో తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఐ రాజు, పి సీ సలీం,శ్రీధర్,రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి బయటకు వస్తే కేసులు

*ఆలేరు డిసెంబర్ 30 (ప్రభాతవార్త)*

పాత సంవత్సరానికి వీడ్కోలు, నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో మద్యం సేవించి రహదారులపైకి వచ్చే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని రాచకొండ పోలీస్ కమీషనరు సుధీర్ బాబు అన్నారు. ఆలేరు పోలీసుస్టేషన్ ను సోమవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. డిసెంబరు 31, జనవరి 1వ తేదీలలో వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఈ విషయంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీసు నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. రహదారులపై సివిల్, ట్రాఫిక్ పోలీసు విభాగాల ఆధ్వర్యంలో 24గంటలు



తనిఖీలు చేపడుతామన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారినైనా వదలబోమన్నారు. యాదాద్రి ఏసిపి రమేష్ కుమార్ , సీఐ కొండల్ రావు , ఎస్సై రజనీకర్ ఉన్నారు.

## నూతన సంవత్సరానికి భక్తుల రద్దీ దృష్ట్యా ఏర్పాట్లు పూర్తి

**-జనవరి 10న జరిగే ముక్కోటి ఏకాదశికు ముమ్మరపర్పాట్లు**

**-తుది దశకు చేరుకున్న విమాన గోపురానికి బంగారు తాపడం పనులు**

**-ముక్కోటి ఏకాదశి రోజున అన్నదాతలకు ప్రాధాన్యత**

**-యాదాద్రి దేవస్థాన ఈవో ఏ.భాస్కరరావు**

*యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త :*

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధికి భక్తులు అధిక సంఖ్యలో వస్తారన్న అంచనా మేరకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులకు తావివ్వకుండా ఏర్పాట్లు పూర్తి చేశామని దేవస్థాన కార్యనిర్వహణాధికారి (ఈవో) ఏ.భాస్కరరావు అన్నారు. ఈ మేరకు దేవస్థానం ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. భక్తులందరికి సరిపోయేలా ప్రసాదాలు చేయించడం జరుగుతుందని, సిబ్బందికి సెలవులు ఇవ్వకుండా ఏర్పాట్లలో నిమగ్నమైనట్లు తెలియజేశారు. స్వామి వారి దర్శనాన్ని తొందరగా మొదలు పెట్టనున్నామని, ప్రత్యేక దర్శనం, వీఐపీ, క్యూలైన్‌లలోని భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. ఇందుకు గాను దేవాలయాన్ని ఆకర్షణీయంగా అలంకరించామని, ప్రత్యేక పూజా కార్యక్రమాల కార్యాచరణ రూపొందించామని అన్నారు. అదేవిధంగా జనవరి 10,2025వ తేదీన జరిగే ముక్కోటి ఏకాదశికు ఏర్పాట్లు పూర్తి చేశామని, తెల్లవారుజామున ఉదయం 5.15 నిమిషాలకు భక్తులకు స్వామి వారు దర్శనమివ్వనున్నారని అన్నారు. ఈ సందర్భంగా విఐపీ బ్రేక్ దర్శనం రద్దు చేశామని, రూ.150ల టిక్కెట్‌తోనే భక్తులందరూ స్వామి వారిని దర్శించుకోవచ్చునని తెలియజేశారు. ప్రతి రోజు స్వామి వారి సన్నిధిలో భక్తులకు 1200 మందికి పైగా అన్నదానం చేస్తున్నామని, వైకుంఠ ఏకాదశికు వచ్చే భక్తులకు అన్నదానం నిర్వహించే అన్నదాతలకు గోత్రనామాలతో పూజ, దర్శనం ఏర్పాటు సౌకర్యం కల్పించామని అన్నారు. అదేవిధంగా విమాన గోపురానికి బంగారు తాపడం పనులు తుది దశకు చేరుకున్నాయని తెలియజేశారు. తెలంగాణ వ్యాప్తంగా బంగారు తాపడం ఏర్పాటు చేస్తున్న ఏకైక దేవాలయం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయమని, 48.5 అడుగుల



ఎత్తులో ఉమ్మడి రాష్ట్రంలోనే పెద్ద విమాన గోపురమని అన్నారు. ఇంతటి విశిష్టత కలిగిన గోపుర నిర్మాణానికి ఆసక్తి గల భక్తులు జనవరి 20వ తేదీలోపు విరాళాలు సమర్పించాలని కోరారు.

## ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

*భూదాన్ పోచంపల్లి, (ప్రభాత వార్త:*

మండలంలోని దేశ్ ముఖి గ్రామంలో సోమవారం ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఈ మేరకు ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ... నర్ర మాధవి (23)అనే వివాహితవరంగల్ జిల్లా వాయల్ పల్లి జనగాం కి చెందిన నర్ర నాగరాజు వడ్డెర పని నిమిత్తం 13 సంవత్సరాల క్రితం దేశ్ ముఖి గ్రామానికి వచ్చి నివాసం ఉండి జీవనం కొనసాగిస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం మూడున్నర గంటల సమయంలో భర్త, అత్త కూలి పని వెళ్లడంతో ఇంట్లో ఎవ్వరు లేకపోవడంతో ఇంట్లో ఉన్న బాబుని బయటకు వెళ్ళమని తలుపు గడియ పెట్టుకొని దూలానికి ఉరేసుకొని మృతి చెందింది. చుట్టుపక్కల వాళ్ళు బాబు ఒక్కడే ఉండటాన్ని గమనించి ఇంట్లోకి వెళ్లి చూడగా మాధవి ఉరి పెట్టుకొని వేలాడుతుండగా ఇరుగుపొరుగుకు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహానికి పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసుకుని మృతికి కారణాలను విచారిస్తున్నట్లు తెలియజేశారు. మృతురాలికి రెండేళ్ల బాబు, పది నెలల పాప ఉంది.

## శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

*రాజాపేట, డిసెంబర్ 30 (ప్రభాతవార్త)*

రాజాపేట లోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద సోమవారం అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అందుకోసం ప్రత్యే కమైన టెంట్లను ఏర్పాటు చేశారు. 800 మందికి పైగా అన్నదానంలో పాల్గొని అభినందించారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.



ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రతిష్ఠ మూర్తులకు ప్రత్యేక పూజలు చేయగా తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బెజగం శ్రీనివాసులు , బెజుగం చంద్రశేఖర్, బెజగం సాయి, మార్త జగదీశ్వర్, బుడమ సత్యనారాయణ, యువజన సంఘం మండల శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్ కుమార్, ఉప్పల శ్రీనివాసులు , మండల శాఖ కోశాధికారి గంగిశెట్టి రాజు, డీలర్ రాజా, మార్త జగదీశ్, సంతోష్, పుల్లూరు శ్రీను,, ఇమ్మడి నర్సిములు, పులిగిల్ల శ్రీనివాసులు, రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రతి నెల అమావాస్య అన్నదాన కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందని పాల్గొన్న పలువురు అభినందించారు. పెద్దల జ్ఞాపకార్థం అన్నదానం చేయడం ఎంతో పుణ్య కార్యమని అన్నారు. రఘునాథ్ పురంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆధ్యక్షులు ఉప్పల సిద్ధిలింగం ఆధ్వర్యంలో జరిగింది.

## శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

*మెళ్లచెరువు డిసెంబర్ 30 (ప్రభాతవార్త)*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, అన్న ప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కా ర్యక్రమాల్లో ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కప్పలకుంటతండా జి.పి. ఉద్యోగి మృతి

*మెళ్లచెరువు డిసెంబర్ 30 (ప్రభాతవార్త)*

మండలంలోని కప ్పలకుంటతండాకు చెందిన గ్రామ పంచాయితీ ఉద్యోగి బాణోతు నాగేశ్వరరావు అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. బాధిత కుటుంబానికి గ్రామ పంచాయితీల కార్యదర్శులు రూ.11 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబాన్ని ఓదార్చారు. అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మాల్లో స్థానిక కార్యదర్శి కొత్త ఉపేందర్, మహ్మద్ అబ్దుల్ ఫరీద్, పవన్‌కుమార్, మోసిన్, గురవారెడ్డి, నాగేంద్రబాబు, సునీత, రషీద్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, శ్యామ్‌కుమార్, దీప్తి, రాజశేఖర్‌రెడ్డితోపాటు బంధు మిత్రులు పాల్గొన్నారు.

## 10వ సారి రక్తదానం చేసిన ఈ.వి. సాత్విక

*(ప్రభాతవార్త సుబేదారి డిసెంబర్ 30:*

యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్ ఈ.వి. సాత్విక (ఢిల్లీ విశ్వవిద్యాలయం నుండి పీజీ పూర్తి) తలసేమియా పిల్లలకోసం తన పుట్టినరోజు పురస్కరించుకొని హనుమకొండ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ లో 10వ సారి రక్తదానం చేశారు.ఆ సందర్భంగా రక్తదానం అనంతరం అక్కడే కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. అనంతరం హనుమకొండ కలెక్టర్ పి. ప్రావీణ్య గారిని మర్యాదపూర్వకంగా కలిసి మిఠాయి అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ,"రెడ్ క్రాస్ సొసైటీ ప్రజల్లో రక్తదానంపై అవగాహన పెంచుతూ యువత రక్తదాన సేవలో భాగస్వాములయ్యేలా ప్రోత్సహిస్తోంది" అన్నారు. ఆయన ప్రేరణతోనే నేను కూడా రక్తదానం మరియు సామాజిక సేవ చేస్తున్నాను" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, ట్రెజరర్ బి. పాపిరెడ్డి, పుల్లూరు వేణుగోపాల్ , రెడ్ క్రాస్ శాశ్వత సభ్యులు ఎం డి నేహాల్ , రజనీకాంత్ రవీందర్, రాజు, శివ తదితరులు పాల్గొని సాత్వికకు శుభాకాంక్షలు తెలిపారు.

# అయ్యప్ప దీక్ష... యువతలో ఆధ్యాత్మికత

*చిట్యాల రూరల్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :*

**ప్రతిరోజూ సెల్ ఫోన్ తో పాటు వివిధ పనుల్లో నిమగ్న మయ్యే యువకులు ఆధ్యాత్మికం వైపు అడుగులేస్తున్నారు. అయ్యప్ప స్వామి దీక్షలను స్వీకరిస్తున్నారు. సాత్విక ఆహారం, చన్నీటి స్నానం, దీపారాధన, అయ్యప్ప శరణుఘోష, నేలపై నిద్రిస్తూ కఠిన నియమాలతో భగ వంతుడి నామస్మరణ చేస్తున్నారు. ఎన్నో అనుభవాలు, మరెన్నో అను భూతులు.. అన్నీ కలిస్తే మహోన్నతమైన పరివర్తనకు అంకురార్పణే అయ్యప్ప దీక్షధారణ, అయ్యప్ప స్వామి మాలధారణతో మానసిక ప్రశాంతత, ఆరోగ్య పరిరక్షణకు మేలు చేకూరుతుందని చెబుతున్నారు.**



### మహిమాన్వితం అయ్యప్ప మాల ధారణ

**నేలంటి వెంకటరమణ (అయ్యప్ప) గురుస్వామి, వెలిమినేడు**



నేను 30 సంవత్స రాలుగా క్రమం తప్పకుండా అయ్యప్ప దీక్షను స్వీకరించి శబరి మలకు వెళ్తున్నాను. సూర్యోదయం కంటే ముందే నిద్రలేవడం వల్ల భక్తి భావం పెరిగి ఒక క్రమశిక్షణ అలవడుతుంది. అయ్యప్ప దీక్షలను ఆషా మాషీగా తీసుకోకూడదు. ఒక్కసారి దీక్ష తీసుకున్నాక ఎక్కడా మినహాయింపు ఉండదు. 41 రోజులపాటు మనసా, వాచా, కర్మణా నియమాలు ఖచ్చితంగా పాటించాలి. హరిహర సుతుడు అయ్యప్ప స్వామి అవతారం ఒక అద్భుతం. ప్రతి ఏడాది మాల వేయడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. అయ్యప్ప మాలధారణ వల్ల శుభాలు జరుగుతాయని నమ్ముతాను. యువత కూడా అయ్యప్ప మాల వేసుకుని 41 రోజులు దీక్ష చేయడం వల్ల మనస్సు అదుపులోకి వస్తుంది. అప్పుడే మనకు తెలియకుండానే నిత్య జీవితంలో ఎన్నో మార్పులను చూడగలం. గురు స్వామిగా దీక్ష ధరించిన మాలధారులకు తనవంతు నియమాలు సూచిస్తూ అయ్యప్ప దీక్ష విశిష్టతను చెబుతున్నాయి. బంధువులు, స్నేహితులు అందరూ నన్ను అయ్యప్ప అనే పేరుతో పిలవడం పూర్వజన్మ సుకృతం.

### దీక్షతో మానసిక ప్రశాంతత.

**పంతంగి ప్రణయ్, పవన్, వసంత్ అయ్యప్ప మాలాధారులు, గుండ్రాంపల్లి**



మేము ముగ్గురం అన్నదమ్ములం. గత నాలుగేళ్లుగా అయ్యప్ప మాల వేస్తున్నాము. అయ్యప్ప దీక్ష నియమాలు ఎంతో కఠినంగా ఉంటాయి. ఆధ్మాత్మిక చింతనతో మనసు ప్రశాంతంగా.. పవిత్రంగా మారుతుంది. ఎటువంటి తారతమ్యం లేకుండా అందరిని స్వామి అని పలకరించడం బాగా అనిపిస్తుంది. ఏకాగ్రత, సాత్విక జీవితం అలవాటైంది. మూడేళ్లుగా దీక్షతో మాలో కనిపించిన మార్పుతోనే మరో సారి దీక్ష తీసుకున్నాము. నియమనిష్టలతో చేస్తున్న అయ్యప్ప దీక్ష వల్ల చక్కటి సేవా భావం కూడా కలుగుతుంది. సంఘంలో ఎలా ఉండాలో నేర్చుకున్నాం. తోటి వారిని ఎలా గౌరవించాలి.. మర్యాదపూర్వకంగా మెలగాలనేది దీక్షా నియమం నేర్పుతుంది.

### ప్రత్యేక జీవన విధానం

**చిలివేరు కృష్ణ గురుస్వామి, చిన్నకాపర్తి**



ఏడేళ్లుగా అయ్యప్ప దీక్ష తీసుకుంటున్నాము. మేము 22 మంది బృందంగా ఏర్పడి దీక్షను ఆచరిస్తున్నాం. నియమ నిష్టలతో నిత్యం అయ్యప్పను స్మరించడం ఉదయం, సాయంత్రం ఆలయంలో పూజ చేయడంతో ఆధ్యాత్మిక ప్రశాంతత కలుగుతుంది. దీక్షలోని కఠిన నియమాల్లో కొన్నయినా జీవితంలో పాటిస్తే ఆరోగ్యం, ఆనందం రెండూ లభిస్తాయి. ప్రతి ఒక్కరితో ప్రశాంతత చిత్తంతో మాట్లాడటం పూజలు, భజనల కార్యక్రమాల్లో పాల్గొనడంతో మనసు ప్రశాంతంగా ఉంటుంది. దీక్షను స్వీకరించినన్ని రోజులూ జీవన విధానంలో ప్రత్యేకత ఉంటుంది. 41 రోజుల దీక్షతో ఆరోగ్యం, ఆహార అలవాట్లతో మార్పులు చోటుచేసుకుంటాయి. ఆరోగ్యానికి ఎంతో ఉపకరిస్తుంది.

### జీవన శైలిలో చాలా మార్పులు

**రుద్రారపు లక్ష్మణ్ గురుస్వామి, చిన్నకాపర్తి**



చిన్నప్పటి నుంచి అయ్యప్ప స్వామిని ఆరాధిస్తాను. ఇప్పటి వరకు ఏడు సార్లు మాలధారణ చేశాను. దీక్షతో కలిగే మంచిని స్నేహితులకు చెబు తుంటాను. అంతే కాకుండా జీవన శైలిలో చాలా మార్పులు వస్తాయి. అందరితో కలిసిమెలిసి ఉండడం, భజన, పారాయణాలు, స్వామి నామస్మరణతో మానసిక ప్రశాంతత కలుగుతుంది. చన్నీటి స్నానం, పాదరక్షలు లేకుండా నడవడంతో ఆరోగ్యపరంగా కూడా మేలు జరుగుతోంది.

### దీక్షతో క్రమశిక్షణ అలవాటైంది

**చిలివేరు శశిధర్ కన్నెస్వామి, చిన్నకాపర్తి**



మొదటిసారి అయ్యప్ప దీక్ష తీసుకున్నాను. మొదట్లో కొంత ఇబ్బందిగా అని పించినా ఇప్పుడు నియమావళి అలవాటైంది. వేకువజామునే నిద్రలేవడం, చన్నీటి స్నానం ఆచరించడం, నిత్య దైవారాధనతో క్రమశిక్షణ అలవాటైంది. దీక్ష సమయం మంచి వైపు నడిపించడంతోపాటు దైవభక్తి, స్నేహభావం పెరుగుతుంది.

## రాష్ట్రస్థాయిలో మెరిసిన విద్యార్థులు

### అభినందించిన నాయకులు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త*



,దువులతో పాటు వివిధ రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దుతూ రాష్ట్రస్థాయిలో జిల్లా పేరును నిలబెట్టి మెరిసేలా శిక్షణనిచ్చారు మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో ఉన్న శ్రీకృష్ణవేణి హై స్కూల్ యాజమాన్యం. ఇటీవలి కరీంనగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి జూడో ఛాంపియన్ పోటీలలో శ్రీ కృష్ణవేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు కనుకు శ్రీజ, కమ్మంపాటి వర్షశ్రీ, నరజ, బద్దం అవిలాష్ గౌడ్‌లు పాల్గొని విజేతలుగా నిలిచి జిల్లాకు పేరును తెచ్చారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి గుర్తింపు తేవాలని విద్యార్థులను ఆశీర్వదించారు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డెభూపాల్ రెడ్డి. సోమవారం విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డా॥మట్ట చెన్నయ్య గౌడ్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గుండ్రాంపల్లి గ్రంథాలయానికి పుస్తకాల బహుకరణ


*చిట్యాల రూరల్ (గుండ్రాంపల్లి), డిసెంబర్ 30, ప్రభాతవార్త :*

చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని గ్రంథాలయం మరియు సమాచార కేంద్రం (గ్లిక్) కు హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షుడు డాక్టర్. యాకూబ్ షేక్ సుమారు 250 పుస్తకాలను గ్రంథాలయం అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్ కు సోమవారం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల హైదరాబాద్ లో నిర్వహించిన 37వ బుక్ ఫెయిర్ ద్వారా పలువురు వితరణగా అందజేసిన పుస్తకాలను గ్రామీణ ప్రాంతాల్లోని గ్రంథాలయాలకు అందజేసి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే గుండ్రాంపల్లి గ్రంథాలయాలనికి పుస్తకాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. యువకులు స్వచ్ఛందంగా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసుకొని 20ఏళ్లుగా నిర్వహించడంతో పాటు ఎన్నో గ్రంథాలయాల ఏర్పాటులో ఈ గ్రంథాలయం స్ఫూర్తిగా నిలవడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో బుక్ ఫేర్ కార్యదర్శి ఆర్. వాసు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి, కాళోజీ గ్రంథాలయ నిర్వాహకుడు ఆందోజు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



## కన్నీళ్లు నవ్వాయి కథకు రాష్ట్ర స్థాయి ద్వితీయ బహుమతి

*చిట్యాలరూరల్ (వట్టిమర్తి), డిసెంబర్ 30, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) ఆధ్వర్యంలో 2022లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కథల పోటీల్లో చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు పెరుమాళ్ళ ఆనంద్ రచించిన కన్నీళ్లు నవ్వాయి అనే కథ ద్వితీయ బహుమతికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుగుతున్న టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర 6వ విద్యా, వైజ్ఞానిక మహాసభలలో భాగంగా సోమవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి చేతుల మీదుగా ఆయనకు రూ. 4వేలు నగదు బహుమతిని అందజేశారు. ఈసందర్భంగా తెలంగాణ సాహితి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, గేయ రచయిత పగిడిపాటి నరసింహ, డా. తండు కృష్ణ కౌండిన్య, సృజన సాహితి ప్రధాన కార్యదర్శి డా. సాగర్ల సత్తయ్య, వట్టిమర్తి జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు పందిరి రమేష్ లతో పాటు పలువురు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె. జంగయ్య, ప్రధానకార్యదర్శి చావ రవి, వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ ప్రధాన సంపాదకులు మాణిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాక్టరీ రద్దు ప్రకటన వచ్చేంతవరకు ఒక్క ఇటుకను కూడా పేర్చనీయం

## పర్యావరణ పరిరక్షణ వేదిక నాయకులు

రామన్నపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త

ఆదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని రామన్నపేట ప్రాంతంలో నెలకొల్పబోమని ప్రకటన వచ్చేంతవరకు ప్రతిపాదిత స్థలంలో ఒక ఇటుకను కూడా పేర్చనీయబోమని పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్ జెల్లెల పెంటయ్య, కోకన్వీనర్ మహమ్మద్ రెహాన్ పర్యావరణ పరిరక్షణ వేదిక నాయకులు తేల్చి చెప్పారు. సోమవారం మండల కేంద్రంలోని జెపి గార్డెన్స్ లో పర్యావరణ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధాని గ్రూప్ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని రామన్నపేట ప్రాంతంలో నెలకొల్పాబోమని ప్రకటించేంతవరకు ఫ్యాక్టరీ రద్దు కోరుతూ నిరంతరంగా ఉద్యమాలు నిర్వహించేందుకు రూపొకల్పన చేసినట్లు వారు తెలిపారు.సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటును రద్దు చేసుకోకుండా లాజిస్టిక్ పార్క్, డ్రై పోర్టు పేరుతో సిమెంటు ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రతి పాదిత ప్రాంతంలో ఎలాంటి పనులు చేపట్టిన అడ్డుకుంటామని వారు అన్నారు. త్వరలోనే నిరంతర ఉద్యమాలకు కార్యాచరణ ప్రణాళిక ప్రకటిస్తామని వారు తెలిపారు. శాంతియుతంగా వివిధ ప్రజాస్వామ్య పద్ధతులలో, పలు రూపాలలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ ఉద్యమాలకు పార్టీలకు అతీతంగా నాయకులు, ప్రజలు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఆర్థిక బలవంతుడైన అధాని మన ప్రాంతంలో అంబుజా సిమెంట్ కంపెనీని నెలకొల్పి ప్రజల ఆరోగ్యాన్ని, మన బ్రతుకులను, మన ఉనికిని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నాడని ప్రజలందరం ఏకమై ప్రజా బలంతో తిప్పి కొడదామని పిలుపునిచ్చారు. ప్రజలు గాలి మాటలను నమ్మ వద్దని, ధైర్యంతో, ఐక్యమత్యంతో ముందుకు సాగుదామని అన్నారు.ఈ సమావేశంలో పర్యావరణ పరిరక్షణ వేదికనాయకులు గోదాసు పృథ్వీరాజ్, ఎర్ర రమేష్ మీర్జా ఫజల్ బేగ్, ఎండి జమీరొద్దీన్, బావండ్లపల్లి బాలరాజు, బదుగు రఘు,ఎండి నాసర్, కొమ్ము శేఖర్, ఆముద లక్ష్మణ్, చిందం ఉమాకాంతం, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.



## కిడ్స్ కింగ్ డమ్"
## ఊరూర ఆరోగ్య సమ్మేళనాలు

బీబీనగర్ డిసెంబర్ 30, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కిడ్స్ కింగ్ డమ్ గ్రామర్ హై స్కూల్ ఆధ్వర్యంలో పలు గ్రామాలలో ఈనెల 27 నుండి ప్రారంభమైన ఊరూర ఆరోగ్య మేళా కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నది. దీనిలో భాగంగానే సోమవారం మండల కేంద్రంతో పాటు గూడూరు, జైనపల్లి, బొమ్మలరామారం మండలం ఫకీర్ గూడెం గ్రామాల్లో ఆరోగ్య మేళా లను నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన వివిధ సైన్స్ సంబంధించిన వాటితోపాటు ప్రజల ఆరోగ్యాలను మెరుగు కొరకు రూపొందించి ప్రదర్శించిన ప్రదర్శనలను పెద్ద ఎత్తున ప్రజలు తిలకించారు. కరోనా వంటి గడ్డు కాలాన్ని ఎదుర్కొని నిలిచిన జనం భవిష్యత్తులో అలాంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కోకుండా ముందస్తు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఈ ప్రదర్శన ద్వారా ప్రజలకు వివరించారు. గ్రామాలలో గత ఐదు రోజుల నుండి నిర్వహిస్తున్న ఊరూర ఆరోగ్య ప్రదర్శనలకు ప్రజల నుండి పెద్ద ఎత్తున ఆదరణ లభించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కొండవీటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పట్ల చైతన్య పరిచేందుకే ఊరూర ఆరోగ్య సమ్మేళనాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



కరోనా ద్వారా ప్రజలు ఆరోగ్య విషయంలో ఎన్నో నేర్చుకున్నారని, భవిష్యత్తులో ఎలాంటి విపత్కర పరిస్థితులైన ఎదుర్కొనే విధంగా చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు మల్ల గారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, గడ్డం బాల్ రెడ్డి, ఉపాధ్యాయులు సునీత సుధాకర్, బాబు ఖాన్, మోహన్ దాస్, అరవింద్, శేఖర్ రెడ్డి షర్మిల, స్వాతి, కిషోర్, అపర్ణ,సిరి, జోత్స్న, ముంతాజ్, సరిత, స్వప్న, రమ్య పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో
## స్థానికులకు అవకాశాలు ఇవ్వాలి

రామన్నపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో స్థానిక తయారీదారులకు అవకాశాలు కల్పించాలని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కన్నెగంటి వెంకటేశ్వరా చారి కోరారు. సోమవారం పట్టణంలోని పాత బస్టాండ్ లో ఉన్న బ్రహ్మంగారి ఆలయ ఆవరణలో జరిగిన సంఘం మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం ఇనుముతో లేదా కర్రతో తయారు చేయబడిన తలుపులు దర్వాజులు కిటికీలు వంటికి సంబంధించిన పనులను స్థానికంగా తయారు చేస్తున్న వారికి అప్పగించి ప్రభుత్వం నిర్ణయించిన ధర తయారీదారుల ఖాతాలో జమ చేసేలా ప్రయత్నం చేయాలని వారన్నారు. స్థానికంగా చేతివృత్తుదారులైన కమ్మర వడ్రంగి తయారీదారులకు కాకుండా కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం వల్ల స్థానికంగా చేతివృత్తుల పైన ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు ఆర్థికపరమైన ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అందుకే ప్రభుత్వపరంగా పూర్తి సహాయ సహకారాలు వారికి అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు గంధ మల్ల దశరథచారి ఆకవరం శ్రీనివాసచారి కన్నెగంటి ప్రభాకర్ చారి చానకొండ శ్రవణ్ చారి మారోజు వెంకన్న అక్క వరకు ఉదయ్ కుమార్ చారి చల్లేటి నరేష్ చారి గిన్నెల సాయికుమార్ చారి పడకంటి నరసింహ చారి దేవరకొండ లక్ష్మీపతి శాల గుండా నాగరాజు కూరెళ్ళ రామకృష్ణ అక్కినేపల్లి ఉపేంద్ర చారి వెంకటాచారి పాల్గొన్నారు



## పేదల పక్షపాతి ఎర్రజెండా

గుండాల, డిసెంబర్ 30 న ప్రభాతవార్త :

నల్లగొండలో జరిగే బహిరంగ సభకు గుండాల మండలం నుంచి సిపిఐ కార్యకర్తలు భారీ ఎత్తున తరలి వెళ్లారు.ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం సిపిఐ అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించిందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ఉత్సవాలను పురస్కరించుకొని నల్లగొండలో జరిగే బహిరంగ సభకు గుండాల నుండి నాలుగు వాహనాలు నల్లగొండకు బయల్దేరాయన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో కొంతమంది పేర్లను నమోదు కాలేదని,ఒక గ్రామము నుండి వేరే గ్రామంలో పేర్లు చాలా నమోదయ్యాయని, ప్రభుత్వం ఎడిట్ ఆప్షన్ ఇచ్చి ఏ గ్రామంలో ఉన్న ఆదే గ్రామంలో నమోదు చేసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పడకండి సత్యనారాయణ చారి,వెంకన్న,మల్లయ్య, ఉప్పుల కొమురయ్య,ఆంధ్రయ్య, తదితరులు పాల్గొన్నారు






## మధ్యాహ్న భోజన పథకంనియమాలు
## తప్పక పాటించాలి...తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి

వలిగొండ డిసెంబర్ 30 (ప్రమాద వార్త):

మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు వడ్డించే పద్ధతులను తప్పక పాటించాలని తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్



హనుమంతరావు ఆదేశానుస్సార మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించడం జరిగిందని, ఇందులో భాగంగా మండలంలోని అరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి సహ పంక్తి భోజనం చేసి మాట్లాడుతూ ఈ పాఠశాలలో అన్ని వసతులు సరిగ్గా ఉన్నాయని, పరిసర ప్రాంతాలు కూడా శుభ్రంగా ఉన్నాయని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలోని పాఠశాలల్లో మెనూ తప్పక పాటించి పరిశుభ్రమైన ఆహారాన్నివిద్యార్థినీ విద్యార్థులకు అందించాలని, ఎలాంటి అవకతవకలు జరిగిన సహించేది లేదని అన్నారు.

## శ్రీ మంగళ్ళ మైసమ్మ ఆలయం వద్ద
## అన్నదానం

బీబీనగర్ డిసెంబర్ 30, ప్రభాతవార్త:

మండలంలోని కొండమడుగు గ్రామ పరిధిలో గల శ్రీ మంగళ్ళ మైసమ్మ ఆలయం వద్ద అమావాస్యను పురస్కరించుకొని గ్రామానికి చెందిన రంగ సుదర్శన్ పద్మ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ



సందర్భంగా ఆలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ గాండ్ల బాలరాజు మాజీ చైర్మన్ గార్లపాటి కృష్ణమూర్తి గుప్తా నాయకులు భాష బోయిన పెంటయ్య, వాకిటి గణేష్ రెడ్డి, బండమీది జంగయ్య గౌడ్ , అంగడి కాంట్రాక్టర్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్, చంద్ర గాని కొండల్ గౌడ్, చెరుకు భాస్కర్ గౌడ్, మీసాల నర్సింహ్మ బత్తుల శ్రీనివాస్ గౌడ్, బండమీది బాల నర్సింహ్మ గౌడ్, పెంటబోయిన ఎట్టయ్య, కడెం జంగయ్య కడెం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన
## ఎంపీడీవో యాకూబ్ నాయక్

రామన్నపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త

మండలంలోని జనంపల్లి గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక ఎంపీడీవో బి. యాకూబ్ నాయక్ సోమవారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన మంచి భోజనాన్ని అందించాలని, అలాగే మెనూ ప్రకారం రుచికరమైన భోజనం తయారు చేయించి విద్యార్థిని విద్యార్థులకు అందించాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. వీరి వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ మాధవి, పంచాయతీ కార్యదర్శి రమాదేవి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# నేరాల నివారణ, కేసుల సత్వర పరిష్కారం అయ్యేలా చూడాలి

**-శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం పాటుడాలి**

**-ఒన్‌టౌన్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్‌పి రాజశేఖరాజు**

*మిర్యాలగూడ, డిసెంబర్ 30 ప్రభాతవార్త*





మిర్యాలగూడ పట్టణంలోని ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌ను సోమవారం మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజుసోమవారం తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా చేపట్టిన కార్యక్రమంలో పోలీస్‌స్టేషన్‌ను క్షుణంగా తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కిట్లను పరిశీలించారు. తనిఖీకి వచ్చిన డిఎస్‌కి పోలీసులు గౌరవ వందన సమర్పణ చేశారు. అనంతరం స్టేషన్ అవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్టేషన్‌లో సిబ్బంది పనితీరు భావుందన్నారు. ఇంచార్జి సిఐ కోట కరుణాకర్ అధ్వర్యంలోపోలీస్‌స్టేషన్లో ఫిర్యాదుల పరిశీలన పరిష్కారంలో సిబ్బంది పనితీరు కనబరుస్తున్నారని, ఫిర్యాదుదారుల పట్ల సానుకూలవాతావరణంలోవారి సమస్యలను తెలుసుకొని సాధ్యమైనంత త్వరగా కేసులు పరిష్కారం చేసి పనితీరు మరింత మెరుగ ఏపర్చుకోవాలన్నారు. పోలీస్‌విధుల పట్లనే కాకుండా వ్యక్తి గత అరోగ్యాన్ని, శారీరక ధృఢత్వాన్ని కాపాడుకోవాలన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే ఉన్నతాధికారులకు తెలిపిపరిష్కార మార్గాలు చూపాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతరం పాటుపడాలన్నారు. స్టేషన్ పరిధిలోజరిగే నేరాల నివారణ కేసుల సత్వర పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ సిఐ పి.నాగార్జున, ఎస్ఐలు శ్రీనునాయక్, సైదిరెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ చల్లా శ్రీనివాస్‌యాదవ్, ఎఎస్ఐలు శ్రీనివాస్, గోపమ్మ, రైటర్ తమీజుద్దీన్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలి

*మోతె,డిసెంబర్30,ప్రభాతవార్త:*



మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ శాంతియుతంగా జరుప ుకోవాలని ,ఎటువంటి అరాచకాలకు పాల్ప డకుండా ఉండాలని స్థానిక ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా తోటి పౌరులకు అసౌకర్యం కలిగి ంచవద్దని, విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ మద్యాన్ని సేవించవద్దని అన్నారు. గొడవలు సృష్టించకుండా సమయానుకూలంగా నడుచుకోవాలని ,కుటుంబంలో కూడా ఎటువంటి సంఘటనలతో నూతన సంవత్సరం ప్రారంభం కాకూడదని ఆకాంక్షించారు. డిసెంబ్ 31 రాత్రి పోలీసుల పెట్రోలింగ్ ఉంటుందని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. తోటి పౌరులకు అసౌకర్యాన్ని కలిగించినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆర్థికసాయం అందచేత

*:మాడుగులపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త*



మాడుగులపల్లి మండల కేంద్రానికి చెందిన, బత్తిని సాంబయ్య గత కొద్దిరోజుల క్రితం మరణించగా, ఆ నిరుపేద కుటుంబానికి ఆసరాగా ఉంటుందని వారి కుటుంబ అవసరాల కోరకై , తోటి గ్రామస్తులు, స్నేహితుల సహకారం తో, ఫోన్ పే, గూగుల్ పే ద్వారా సెకరించ గా వచ్చిన,56,000 యాభైఆరువేల రూపాయలను సోమవారం నాడు మృతుడు బత్తిని సాంబయ్య కుటుంబ సభ్యులైన, బత్తిని సుశీలమ్మ కు, ఆరూరి నరేష్ ఆధ్వర్యంలో అందచేశారు, కార్యక్రమం లో వారి వెంట కొలగాని నాగరాజు, వెంకన్న తదితరులున్నారు.

## సర్పంచ్ పదవి ఎస్సీ కేటగిరికి కేటాయించాలి

*త్రిపురారం. ప్రభాతవార్త:*

మండలంలోని మాటూరు గ్రామపంచాయతీని రొటేషన్ పద్ధతి ప్రకారం ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించాలని సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అంద చేసినట్లు గ్రామానికి చెందిన కలకొండ శ్రీనివాస్, మడుపు అభిరామ్, శివ శంకర మల్లయ్య లు తెలిపారు. ఈ మేరకు గ్రామపంచాయతీ జనాభా, కుటుంబాల గణాంకాలతో సహా 1995 నుండి 2024 వరకు వివిధ సామాజిక వర్గాలకు జనాభా ప్రాతిపదికన కేటాయించిన రిజర్వేషన్లు తదితరాంశములపై జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి, జిల్లా పంచాయతీ అధికారి మురళికి వినతిపత్రంలో పేర్కొన్నట్లు వారు తెలిపారు. గత 30 ఏళ్లుగా గ్రామంలోని ఎస్టీ జనాభా తర్వాత స్థానంలో ఉన్న ఎస్సీ సామాజిక వర్గానికి ఇప్పటివరకు సర్పంచి పదవిలో రిజర్వేషన్ కల్పించలేదని, తక్కువ ఉన్న బీసీ సామాజిక వర్గానికి గతంలో ఒకసారి సర్పంచ్ పదవిని రిజర్వ్ చేసినట్లు తెలిపారు. సామాజిక వివక్షతను విడనాడి పంచాయతీ రిజర్వేషన్ లో తమ సామాజిక వర్గానికిఅవకాశం కల్పించాలని కోరారు. నాగయ్య,ఎల్లయ్య, ఏసు, నాగయ్య, సాయి కృష్ణ, ఉదయ్ కిరణ్ లక్ష్మయ్య తదితరులున్నారు.

## కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

*మాడుగులపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త.*



పార్లమెంటులో రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సందర్భంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో స్వేచ్ఛ, సమానత్వం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సాధ్యమైందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక దళితులపై మైనారిటీలపై దాడులు విపరీతంగా పెరాగాయన్నారు. అంబేద్కర్ ను అవమానిస్తే దేశ ప్రజలందరినీ అవమానించడం అని అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను దేశ ప్రధాని మోడీ సమర్థించడం సిగ్గు చేటు అన్నారు..ఇప్పటికైనా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలన్నారు. లేని పక్షంలో దేశ వ్యాప్తంగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల సీనియర్ నాయకులు దేవిరెడ్డి అశోక్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు పుల్లెంల శ్రీకర్, పతాని శ్రీను, జూకూరి నాగయ్య, అయితగాని విష్ణు, గడగోజు వెంకటాచారి మరియు నాయకులు భూపతి రెడ్డి, ఎలిజాల రమేష్ పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

*త్రిపురారం. ప్రభాతవార్త:*

మండలంలోని కంపాసాగర్ లో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న సహాయక వంట మనిషి పోస్టును భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ తెలిపారు. సమగ్ర శిక్ష పథకంలో బోధనేతర సిబ్బంది నియామకంలో భాగంగా ఇప్పటివరకు ఈ పోస్ట్ లో పనిచేసిన వ్యక్తి రాజీనామా సమర్పించడంతో ఏర్పడిన ఖాళీలో ఏడో తరగతి ఉత్తీర్ణత సాధించి 18 నుండి 45 ఏళ్ల వయసు గల మండల పరిధిలోని మహిళా అభ్యర్థి వచ్చే నెల 4లోగా స్థానిక మండల వనరుల కేంద్రంలో దరఖాస్తు సమర్పించాలన్నారు.

## పద్మశాలి సంఘం అధ్యక్షులు బింగి బాలరాజు కు సత్కారం

*రాజాపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

రాజపేట మండలం రఘునాథపురం గ్రామ పద్మశాలి సంఘం నూతన అధ్య క్షుడిగా ఎన్నికైన బింగి బాలరాజుని సోమవారం సత్కరించిన బిఆరెస్ శుభాకాంక్షలు తెలిపారు. బిఆరెస్ రాజాపేట మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుర్రం సిద్ధిరాములు కటకం స్వామి ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్ గౌడ్ నల్ల అశోక్ భోగరాజు చెన్న నర్సింగరావు బింగి రమేష్ కటకం వెంకటేష్ డీలర్ పోశయ్య పుట్ట బత్తిని మల్లికార్జున్ ఆడపు బాబు సంగిశెట్టి అనిల్ కటకం పృథ్వీరాజ్ నల్ల శంకర్ బేతి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వార్త



## ప్రతి పల్లెకు బస్సు సౌకర్యం కల్పించాలి

**ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి**

*మిర్యాలగూడ, డిసెంబర్ 30 ప్రభాతవార్త*



నల్లగొండ జిల్లాలో ప్రతి పల్లెకు బస్సు సౌకర్యం కల్పించేందుకు బస్సుల సంఖ్యను పెంచాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళాసంఘం(ఐద్వా) జిల్లా అద్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం అర్టీసి డిఎంకు వినతిపత్రాన్ని అందజేశారు. ఐద్వా అధ్వర్యంలో మిర్యాలగూడ బస్టాండ్‌లో సంతకాల సేకరణ చేపట్టిన అనంతరం వారు మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని, మహిళల, వృద్దుల, వికలాంగులు, గర్బవంతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని గ్రామాలకు నూతనంగా బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘంజిల్లా సహాయ కార్యదర్శి పాతూరి గోవర్థన, జిల్లా కమిటి సభ్యులు అరుణ, ఊర్మిళ, మండలకార్యదర్శి మంగ, పట్టణ కమిటి సభ్యులుపూలమ్మ, పల్లవి, మున్ని తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ గ్రామీణ-2 ఎస్ఐగా వెంకటేశ్వర్లు

*మిర్యాలగూడ, డిసెంబర్ 30 ప్రభాతవార్త*



మిర్యాలగూడ గ్రామీణ-2 ఎస్ఐగా సిహెచ్ వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే సంబంధితపోలీస్‌స్టేషన్‌కు సమాచారాన్ని అందించాలన్నారు.

## తెలంగాణ గోల్డ్‌కప్ క్రికెట్ పోటీలు: సౌత్‌జోన్ కో-అర్డినేటర్ కావలి వెంకన్న

*మిర్యాలగూడ, డిసెంబర్ 30 ప్రభాతవార్త*

తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్వర్యంలో జనవరిలో 'రూరల్ క్రికెట్ అన్ గ్లోబల్ వికెట్' అనే నినాదంతో తెలంగాణ గోల్డ్ కప్ 2025 క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సౌత్‌జోన్ కో-అర్డినేటర్ కావలి వెంకన్న తెలిపారు. హైద్రాబాద్‌తో సహా 32 జిల్లాలో ఈ సారి తెలంగాణ గోల్డ్‌కప్ పేరుతో క్రికెట్ సంబరాలు లీగ్ కమ్ నాకౌట్ పద్దతిలో నిర్వహించి క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. జాతీయ అంతర్జాతీయస్థాయిలో రాణించేందుకు క్రీడాకారులకు ఈ అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. విజేత జట్టుకు రూ.50వేలనగదుతో పాటు ట్రోఫి, రన్నరప్ జట్టుకు రూ.25వేల నగదు, ట్రోఫీలు అందజేయనున్నట్లు తెలిపారు. పోటీల నిర్వహణ కోసంనిర్వాహణ కమిటి నిబంధనల మేరకు కొంత ఎంట్రీ ఫీజును నిర్ణయించామన్నారు. ఈ అవకాశాన్ని నల్లగొండ జిల్లా క్రికెట్‌క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు సెల్: 9573377729,9989168171ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పోతుల నరేందర్, తిపిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, కోచ్ రాజు,గౌరు రాజీవ్ తదితరులు పాల్గొన్నారు



# ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందించని ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలి

*తుంగతుర్తి.డిసెంబర్ 29. ప్రభాతవార్త*

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన మీద పట్టు పెంచుకొని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా ప్రతిపక్ష నాయకుల పై అక్రమ కేసులు పెట్టి పబ్బం గడుపు తుందని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు సోమవారం మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏడాది కాలంగా ప్రజా పాలన అంటూ పబ్బం గాడిపిన కాంగ్రెస్ ప్రభుత్వపెద్దలు ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ప్రజలకు సరైన పద్ధతిలో అందించలేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేసే ప్రకటన ఒక విధంగా. రాష్ట్ర మంత్రులు చేసే ప్రకటన మరొక విధంగా ఉందని వీళ్ళ ప్రకటనలు విన్న రాష్ట్ర ప్రజలు గంధలు గందరగోళ పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు ఎన్నికల ముందు ప్రకటించిన 6 గ్యారంటీలను అమలు చేయడానికి సబ్ కమిటీలని కాలయాపన చేస్తూ నారని అన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను మరోసారి మోసం చేయడానికి ఇందిరమ్మ ఇండ్ల సర్వే అని మొదలు పెట్టారని అన్నారు. కులగణన పేరుతో కొంతకాలం మభ్య పెట్టారని దాన్ని ఇప్పుడు మరుగున పడేశారని అన్నారు బీసీ రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు ప్రకటించరాదని అన్నారు. రెండు



లక్షల రుణమాఫీ చేయకపోను నాలుగో విడతలో ప్రకటించిన ప్రకటించిన రుణమాఫీ రైతులకు తమ ఖాతాలో డబ్బులు జమ కాలేదని రైతులు బ్యాంకుల చుట్టూ తిరిగిన సమాధానం చెప్పే వారే కరువయ్యారని అన్నారు ఈ పరిస్థితులను గమనించిన రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. అనంతరం భారత మాజీ ప్రధాని ఆర్థిక సంస్కర్త మన్మోహన్ సింగ్ గారికి సంతాపాన్ని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్. నాయకులు గోపగాని శ్రీనివాస్ గౌడ్. గోపగాని వెంకన్న. కొండగడుపుల వెంకటేష్. అఖిల్. వెంకటేష్ పాల్గొన్నారు

# నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు జాగ్రత్తలు పాటించాలి

*తిరుమలగిరి డిసెంబర్ 30 ప్రభాతవార్త.*

నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునే వారు తగిన జాగ్రత్తలు పాటించాలనీ, ప్రమాదాలకు దూరంగా ఉండాలని సోమవారం నాడు విలేకరులతో ఎస్సై సురేష్ తెలిపారు. రహదారులు బ్లాక్ చేసి ఉత్సవాలు చేయవద్దు. అలా చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించేవద్దు. ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు. ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం నేరం. అలా చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పమన్నారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు న్యూ ఇయర్ వేడుకలలో నిషేధిత



డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మద్యం దుకాణాలను నిర్ణీత స మయంలో క్లోజ్ చేయాలి, ఈ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలి. న్యూ ఇయర్ అఫర్ ల పేరిట సైబర్ నేరగాళ్లు ఆర్థిక నష్టం కలిగించే అవకాశం ఉన్నది కావున అపరిచితులతో వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ అకౌంట్ వివరాలు, పిన్ నబర్స్ లు ఇవ్వవద్దు. ఆయన సూచించారు. అంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు హెచ్చరించారు. అత్యవసర సమయంలో స్థానిక పోలీసు అధికారులకు, డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలు ఉపయోగించుకోవాలి ఆయన కోరారు.

# నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

*నాగారం డిసెంబర్ 30 ప్రభాతవార్త.*

నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి అని నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి అన్నారు. వేడుకల సందర్భంగా తగు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రమాదాలకు దూరంగా ఉంటూ పిల్లలు పెద్దలు అందరూ ఇంటి వద్దనే ఉత్సవాలు జరుపుకోవాలి అని సూచించారు.అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరిగినది అని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి వేడుకలు, నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పోలీస్ యంత్రాంగం మొత్తం ముఖ్యంగా పటిష్ఠమైన బందోబస్త్, నిత్యం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆయన వెంట ఎస్సై ఐలయ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.



# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. డిసెంబర్ 30 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు సోమవారంశాస్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వైభవంగా జ్ఞాన సరస్వతి దేవాలయంలో ధనుర్మాస పూజలు

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ పట్టణంలో టీచర్స్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో మూలా నక్షత్రంను పురస్కరించుకొని సోమవారం సరస్వతి అమ్మవారికి అభిషేక పూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆలయంలో కొలువై ఉన్న అమ్మవారి




మూలవరులకు పంచామృతాలతో పంచ సూక్తా లతో పూజలు నిర్వహించారు. పట్టు వస్త్రాలతో, పూల మాలల తో అమ్మవారిని ప్రత్యేకంగా అందంగా అలంకరించారు. శ్రీ సూక్తం పారాయణ చేసి లక్ష్మీ గణపతి హోమాన్ని నిర్వహిం చారు.మట్టపల్లి వేద పాఠశాల నుంచి వచ్చిన వేద పండితులు చరణ్ శర్మ, విశ్వనాథ శర్మ వేద పఠనం శ్రావ్యంగా గానం చేశారు. ప్రాత కాలంలో శ్రీకృష్ణ, గోదా, రామానుజ అష్టోత్తరాలతో పూజ చేసి, తిరుప్పావై పాశురాలను మహిళలు వీనుల విందుగా పఠించి తమ భక్తిని చాటుకు న్నారు తితిదే ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు సారధ్యంలో శ్రీమాన్ ముడుంబై దామోదరా చార్యులు ఈనాటి 15వ పాశురాన్ని భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్టు ముత్తు సోమలక్ష్మి, దేవాలయ అర్చకులు పురుషోత్తమ శర్మ, మహిళలు చంద్రకళ, భవాని, శ్రీలత, జ్యోతి, జానకి, కీర్తన, రమ, శైలజ తదిత ర మహిళా భక్తులు పాల్గొన్నారు




# తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ డాక్టర్ గుమ్మడి వెన్నెలను. కలిసిన పాలకుర్తి శ్రీకాంత్

*తిరుమలగిరి డిసెంబర్ 30 ప్రభాతవార్త*

తెలంగాణ సాంస్కృతిక సారధి నూతన చైర్మన్ గా ప్రజా గాయకుడు గద్దర్ అన్న బిడ్డ డాక్టర గుమ్మడి వెన్నెల ను హైదరాబాద్ కల్చరల్ కాంప్లెక్స్ మాదాపూర్ కార్యాలయంలో సూర్యాపేట జిల్లా సాంస్కృతిక సారధి గాయకులు పాలకుర్తి శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు సాంస్కృతిక సారథి ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వంతో చర్చించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజా పాలన ఆరు గ్యారెంటీలు ప్రజా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆమె సూచించారు.



# నూతన సంవత్సర వేడుకలు ఆనందోత్సవాలతో జరుపుకోవాలి

## ఎస్సై వీరన్న

*మద్దిరాల/ డిసెంబర్ 31: ప్రభాతవార్త:*



నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సవాలతో వినోదం విషాదంగా మారకుండా వేడుకలు జరుపుకోవాలిని ఎస్ఐ వీరన్న తెలిపారు ఈ సందర్భంగా సోమవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వం విధించిన నియమ నిబంధనలు పాటించి వేడుకలు జరుపుకోవాలనిమద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపే వారిపై, బైకులపై త్రిబుల్ రైడింగ్ చేస్తూ, కేరింతలు కొడుతూ ,బైకులను స్నేక్ డ్రైవింగ్ చెస్తూ,తోటి వారికీ ఇబ్బంది కలిగిస్తూ , అశాంతి వాతావరణం కలిగించాలని చూస్తే వారిని గుర్తించి, వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుంది.జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 31న విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది మైనర్ వాహనాలు నడిపి పట్టుబడితే వారి పైన వారి తల్లిదండ్రుల పైన కేసులు నమోదు చేస్తాం గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై డాగ్స్ కార్డ్స్ ప్రత్యేక బృందాల ద్వారా తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది అదేవిధంగా రాత్రి రోడ్ల పై కేకులు కట్ చేసినా, డిజే లు పెట్టి డాన్సులు చేసినా, మద్యం సీసాలతో బహిరంగంగా తాగుతూ కనిపించిన వారిపై తగు చర్యలు తీసుకోబడును.నూతన సంవత్సరం సందర్భంగ అతి ఉత్సాహం చూపిస్తూ, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తూ ప్రభుత్వ ఆస్తులను కానీ, ప్రజల ఆస్తులని కానీ, ధ్వంసం చేస్తే వారిపై కేసులు నష్టపరిహారం పై చర్యలుంటాయి నూతన సంత్సర శుభాకాంక్షలు చెప్పే క్రమములో అసభ్య సందేశాలు, అసభ్య ఫోటో లు పంపించిన,అసబ్య ఆడియోలు పంపిస్తే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకొనబడును. ఈ నూతన సంత్సర వేడుకలు ప్రశాంత వాతావరణములో జరుపుకొనుటకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పరిధిలో 31 నాడు వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, నిర్వహించడం జరుగుతుంది.ఈ నూతన సంత్సర వేడుకలలో భాగంగా తల్లి దండ్రులకు విజ్ఞప్తి ఏమనగా మీమీ పిల్లలతో యుక్తముగా కుటుంబ సమేతముగా ,మిమి ఇళ్లలోనే వేడుక జరుపుకోవాలి. క్షణికా ఆవేశంలో తాత్కాలిగా ఆనందం కోసం చేసిన చర్యల వలన ప్రమాదము జరిగినా అది మీ కుటుంబంలో తీరని దుఃఖం మిగులుస్తుంది ఏదైనా జరగరానిది జరిగితే పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుంది ఇది గమనించగలరు.మైనర్ పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వవద్దని ప్రజలకు సూచించారు.

# నిరంతరం విద్యార్థుల సమస్యలపై పోరాడే విద్యార్థి సంఘం ఎస్ ఎఫ్ ఐ

*ఆలేరు డిసెంబర్ 30 ప్రభాతవార్త*

నిరంతరం విద్యార్థుల సమస్యలపై పోరాడే దే విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాపుల నరేష్ అన్నారు. ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఎస్సార్ జూనియర్ కళాశాలలో ఘనం గా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా స్వాతంత్ర ప్రజాస్వామ్య సోషలిజం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని , స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం అనే నినాదంతో 1970లో డిసెంబర్ నెలలో ఎస్ఎఫ్ఐ కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలో ఏర్పడిందన్నారు. విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ పోరాటాలను కొనసాగిస్తూ అన్నారు.



ఈ కార్యక్రమంలో డి వై ఎఫ్ ఐ పట్టణ కార్యదర్శి బొనగిరి గణేష్, మాజీ మండల అధ్యక్షులు మాదాని నవీన్ ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు కంతి విక్రమ్ కమిటీ సభ్యులు రాజ్ కుమార్,సిద్దార్థ్,కళాశాల విద్యార్థులు ప్రియాంక,సింధు,ప్రవలిక,సంకీర్తన,వెంకటేష్,రవి భానుప్రసాద్ పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లు అర్హులకే అందజేయాలి

*ఆలేరు డిసెంబర్ 30 ప్రభాతవార్త*

రేవంత్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను వార్డు సమావేశాల ద్వారానే ఎంపిక చేసి అర్హులకే అందజేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ఏ ఇగ్బల్ అన్నారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రం స్థాయికి తగ్గట్టుగా ఆలేరు పట్టణంలో మొదటి విడతలో 1000 నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు . అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని, గత 15 సంవత్సరాల నుండి రేషన్ కార్డులు ఇవ్వకపోవడం రేషన్ కార్డులో కొత్త పేర్లు చేర్చకపోవడం వలన సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవడం కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని



అన్నారు. వెంటనే అర్హులైన పేదలందరికీ తెలరేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోరీగాడి రమేష్, ముప్పిడి యాదగిరి ,బోనగిరి గణేష్, కాసుల నరేష్, రాజేష్ ,నవీన్, తదితరులు పాల్గొన్నారు

# హాస్టల్ విద్యార్థులు మలేరియా, డెంగ్యూ వ్యాధుల నుండి రక్షణ పోందాలి

*మోటకొండూర్ ప్రభాతవార్త డిసెంబర్ 30*

హాస్టల్లలో విద్యార్థులు దోమలతో వచ్చే మలేరియా, డెంగ్యూ వ్యాధుల నుండి రక్షణ పోందాలని ,వ్యాధులు సోకితే వెంటనే వైద్యశాలలకు వెళ్ళి మెరుగైన చికిత్స పోందాలని వైద్యాదికారి డాక్టర్ విజయ్ తెలిపారు ఆయన సోమవారం కలెక్టర్, జిల్లా వైద్యాధికారి ఆదేశాలతో మండల పరిధిలోని ఎస్సీ బాలుర వసతి గృహములో, మహాత్మ జ్యోతి పూలే బిసి బాలికల వసతి గృహము లో వైద్య శిబిరాలు నిర్వహించామని, తెలిపారు బాలికల గురుకుల వసతి గృహలలో 32మందికి, బాలుర వసతి గృహనందు నలుగురికి చిరు వ్యాధులైన సర్ది, దగ్గు, అలర్జీ,తలనొప్పి, వంటి చిన్న వ్యాధులకు చికిత్స చేసి, మందులను అందజేశామని



తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శివాని, ఎం.ఎల్. హెచ్ పి పార్వతమ్మ, హెచ్ ఈ ఓ నరసింహ, ప్రిన్సిపల్ జ్యోతి, వార్డెన్ ఆనంద్,ఆరోగ్య కార్యకర్తలు ధనమ్మ యాకయ్య, ఆశా కార్యకర్తలు మహాలక్ష్మి ఐలమ్మ, వసతి గృహాల సిబ్బంది పాల్గొన్నారు. వసతి గృహాల పరిసరాలను సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందించాలి

*మోటకొండూర్ ప్రభాతవార్త డిసెంబర్ 30*



ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధనతోపాటు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని సబ్ రిజిస్టర్ తహసీల్దార్ శాంతి లాల్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చాడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా భోజన ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడి వారికి పలు సూచనలు చేశారు. సరుకుల స్టాకు, వంట గదుల్లో బియ్యం, ఆకుకూరలు, కూరగాయలు, గుడ్లు వాటి నాణ్యతను పరిశీలించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలగంగాధర్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు

# మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

*మాడుగులపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త*



కొత్తగూడెం కాంగ్రెస్ నాయకుడు గడ్డం జానా రెడ్డి మండలంలోని కొత్తగూడెం వద్ద నార్కెట్పల్లి అద్దంకి జాతీయ రహదారి పై, మృతుడు తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి వస్తుండగా, వెనకాలే, అతి వేగ ంగా, అజాగ్రత్తగా వచ్చిన కారు దికొట్టడం తో మృతి చెందగా విషయం తెలిసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి . మృతుడు జానా రెడ్డి కి నివాళులర్పించి, పూలమాల వేసి, కుటుంబ సభ్యులకు ఓదార్చి తక్షణ సహాయం కింద లక్ష రూపాయలను కుటుంబ సభ్యులకు అందచేశారు. భవిష్యత్తు లో ఆ కుటుంబానికి అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు కార్యక్రమం లో . వారి వెంట డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాడుగులపల్లి మాజీ జడ్పిటిసి పుల్లెంల సైదులు,మాడుగులపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, వడ్డే సైదిరెడ్డి, సిద్ధార్థ రెడ్డి, పాల్గొన్నారు.

# గురుకులాన్ని ఆకస్మికంగా సందర్శించచన ప్రత్యేక అధికారి

*రాజాపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త*

రాజపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రత్యేక అధికారి శ్యామసు ందర్ ఆకస్మిక తనిఖీ చేశారు.దీనిలో భాగంగా అక్కడ స్థానిక వైద్య అధికారి భరత్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్యాంపును పరిశీలించారు . విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మెను అమలు తీరును పరిశీలించారు.అదేవిధంగా వంట సామాగ్రిని చింతపండు,బియ్యం వివిధ ఆహార పదార్థాలను పరి శీలించారు .ఈ అకస్మిక తనిఖీలు ప్రత్యేక అధికారి శ్యాంసుందర్,స్థానిక గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్,వైస్ ప్రిన్సిపాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.




# అంబేద్కర్‌ను అవమానపరిచిన అమిత్ షాను మంత్రి పదవి నుండి తొలగించాలి

*తుర్కపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త*




అంబేద్కర్ ను అవమానపరిచిన అమిత్ షాను మంత్రి పదవి నుండి తొలగించాలని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూత్వ పదజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బిజెపి తహతహలాడుతుందని అన్నారు. దేశానికి ఈ రాజ్యాంగం పనికిరాదని అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కుట్రలో భాగంగా అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాతను అవమానపరిచారని అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తలారి మాతయ్య, గడ్డమీది నరసింహ, తూటి వెంకటేశం, ఆవుల కలమ్మ, నాయకులు కోట నాగరాజు, తూటి స్వామి, చిన్నూరు దానయ్య, తదితరులు పాల్గొన్నారు

# సీపీఐ శత జయంతి ఉత్సవాలకు తరలిన నాయకులు

*రాజాపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త*




భారత కమ్యూనిస్టు పార్టీ వంద వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రం లో జరిగే బహిరంగ సభకు సోమవారం రాజపేట మండలం నుండి బేగంపేట సింగారం రఘునాథపురం దూది వెంకటాపురం సిపిఐ కార్యకర్తలు సిపిఐ సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చిగుర్ల లింగం ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు. సిపిఐ కార్యకర్తలు బేగంపేట గ్రామ శాఖ కార్యదర్శి మూల హరినాథ్, సింగారం కార్యదర్శి ఆకుల బల నరసయ్య, రఘునాథపురం కార్యదర్శి రచ్చ నర్సింలు, దూది వెంకటాపురం కార్యదర్శి కుమ్మరి భాస్కర్ తదితరులు తరలి వెళ్లారు.

# తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం

*.ఆలేరు డిసెంబర్ 30 ప్రభాతవార్త*

తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం దిశగా సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందని ఆలేరు నియోజకవర్గ కోఆర్డినేటర్ రేగు బాల నరసయ్య తెలిపారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక రైల్వే గేట్ వద్ద తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలుగుదేశం పార్టీ 202426 వరకు సభ్యత్వ నమోదు వల్ల 5లక్షల ఇన్సూరెన్స్, తక్షణ సహాయంగా రూ:10,000/ లు అందజేయడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్రెడ్డి సాంభిరెడ్డి,పట్టణ అధ్యక్షుడు రాచర్ల నర్సింహులు, టి ఎన్ ఎస్ ఎఫ్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ భోగ సంతోష్, వడ్డేమాన్ వెంక టేష్, వాసాల బిక్షపతి, వాసాల అశోక్,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ బహిరంగ సభకు తరలి వెళ్ళిన నేరేడుచర్ల సిపిఐ శ్రేణులు

*నేరేడుచర్ల డిసెంబర్ 30 ప్రభాతవార్త*



నల్లగొండలో జరుగుతున్న సిపిఐ శత వార్షికోత్సవ బహిరంగ సభకు సోమవారం నేరేడుచర్ల సిపిఐ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ వంద సంవత్సరాల క్రితం పేద మధ్యతరగతి వర్గాల ఆశాజ్యోతి ఎర్రజెండా సిపిఐ భారత దేశంలో ఏర్పడిందని నాటి నుంచి నేటి వరకు ప్రజా సమస్యలపైఅలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. సంపూర్ణ స్వాతంత్ర పోరాటం కు పిలుపునిచ్చిన మొట్టమొదటి రాజకీయ పార్టీ సిపిఐ అని, ప్రపంచ ప్రఖ్యాత తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటానికి నాయకత్వం వహించి నిజాం నవాబును పారద్రోలి హైదరాబాదు రాష్ట్రాన్ని భారత యూనియన్ లో విలీనం చేసిన ఘన చరిత్ర సిపిఐది అని, నందికొండ ప్రాజెక్టు సాధన కొరకు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సాధన కొరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు సిపిఐ పాత్ర అద్వితీయమైనదని భవిష్యత్తులోనూ కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్నప్రజా వ్యతిరేక విధానాల పైన యువతను మహిళలను కార్మికులను సమీకరించి ప్రజాపోరాటాలనిర్వహించిచనునన్నట్లుఆయనతెలిపారు. ఈకార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి ముళ్ళ జానయ్య ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు ఊదర వెంకన్న ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమర్రాజు వెంకట్ ఎస్.కె మధార్ మహేష్ పానుగంటి మహేష్ శీలం రాంబాబు కొండ అంజయ్య రావుల ఉపేందర్ నూతనగంటి నరసమ్మ తదితరులు పాల్గొన్నారు

## నల్గొండ సిపిఐ సభకు భారీగా తరలిన నాయకులు

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 30, ప్రభాతవార్త*



:సిపిఐ పార్టీ 100 వసంతాల ఉత్సవాల సందర్భంగా నల్లగొండలో సోమవారం నిర్వహిస్తున్న సిపిఐ పార్టీ భారీ బహిరంగ సభ కు హుజూర్ నగర్ జంగిడి యాదవ బజార్ నుండి సిపిఐ పార్టీ,మహిళా సమాఖ్య ల ఆధ్వర్యంలో ఐదు వాహనాలలో భారీ ఎత్తున పార్టీ నాయకులు, సభ్యులు సానుభూ తి పరులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ లు మాట్లాడుతూ తెలంగాణలో భూమికోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. అధికారం ఉన్న లేకున్నా నిరంతరం ప్రజాసమ స్యల పై స్పందిస్తూ ఆకలి పేదరికం ఎక్కడ ఉంటే అక్కడ కమ్యూనిస్టు పార్టీ వారికీ అండగా ఉండి పోరాడుతుందని,కమ్యూనిజం అజేయమని అన్నారు. ఈ బహిరంగ సభకు తరలి వెళ్ళిన వారి లో సిపిఐ నాయకులు పశ్య పిచ్చమ్మ, సుందరి పద్మ, దేవరం రవీందర్ రెడ్డి, కొట్టుమోహన్ రావు, సిగినం పుల్లమ్మ, సోమ గాని లక్ష్మమ్మ, వడ్లానపు వెం కన్న, కూరాకుల వెంకన్న, కొట్టు కృష్ణ,బొమ్మన బోయిన వీరయ్య తదితరులు పాల్గొన్నారు

# సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్షలు

*నేరేడుచర్ల డిసెంబర్30 ప్రభాతవార్త*



తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో సోమవారం నేరేడుచర్ల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారిపి సత్యనారాయణ రెడ్డి ప్రశ్న పత్రాలను ఆవిష్కరించగా పదవతరగతివిద్యార్థులకు మండల స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పోటీ పరీక్షను నిర్వహించారు. ఈ పోటీలలో ఇంగ్లీష్ మీడియంనుండి మొదటి బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిర్శించర్ల విద్యార్థిని డి ప్రణవి. ద్వితీయ బహుమతిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్ దిన్న విద్యార్థిఏస్ గీతిక. తృతీయ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల విద్యార్థి బానోత్ మనోజ్ . తెలుగు మీడియం నుండి మొదటి. ద్వితీయబహుమతులుజిల్లాపరిషత్ఉన్నతపాఠశాల మేడారంవిద్యార్థి నిలుఎం. షాలిని. హారిక. తృతీయ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతకుంట్ల విద్యార్థి జి. రాకేష్ సాధించగా స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు బహుమతులను అందజేశారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు రానున్నజనవరి 4 న సూర్యాపేటలో జరిగే జిల్లా స్థాయి పోటీ ల లో పాల్గొననున్నారు. ఈకార్యక్రమములో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరం సభ్యులు యడవల్లి కృష్ణయ్య, యడవల్లి జానయ్య, జుకూరి శ్రీనివాస్, రౌతు సత్యనారాయణ యాదయ్య పాల్గొన్నారు.

# ఇటుక బట్టి కార్మికులకు కనీస కూలి వేతనం ఇవ్వాలి

### ఐ ఎన్ టి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎడగాని నాగన్న గౌడ్

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :*



హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలో పలు మండలాల్లో గల ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతన కూలి ఇవ్వాలని ఐ ఎన్ టి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగని నాగన్న గౌడ్ అన్నారు. సోమవారం కార్మికుల యొక్క వేతన ఒప్పందం విషయంలో పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డు పాత చింతల మిల్లు ప్రాంగణంలో, హుజూర్ నగర్ ప్రాంత ఇటుక బట్టి యజమానులు,కార్మికుల ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేసి కార్మికుల యొక్క త్రైవార్షిక అగ్రిమెంట్ గురించి యూనియన్ గౌరవ అధ్యక్షులుగా ఆయన పాల్గొని చర్చలు వేతన కూలి ఒప్పంద చర్చలు చేశారు. ఈ సందర్భంగా ఇటుక బట్టి యజమానులు కూలి పెంపు విషయంలో అనుకూలంగా స్పందించగా కొంతమేర చర్చలు సఫలం అయ్యాయి. పూర్తిస్థాయి కూలి ఒప్పందం కొరకు మరోసారి చర్చించడానికి నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని కోరారు. కార్మికులందరికీ భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం కార్మికులందరు ఐ ఎన్ టియుసి కార్మిక సంఘం అనుబంధంగా వారు సమాన పనికి సమాన వేతనం, ఎనిమిది గంటల పని విధానాన్ని, కచ్చితం గా అమలు చేయాలని ప్లకార్డుల ప్రదర్శించి కాసేపు నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య, జిల్లా కార్యదర్శి చింతకాయల రాము, సలిగంటి జానయ్య, కందుల వెంకన్న,పాలకూరి లాలు, తాతారావు, మంగా, నాగమణి ఇతర ఇటుక బట్టి కార్మికులు పాల్గొన్నారు,

## హుజూర్ నగర్ వార్త

# ఒలంపియాడ్ పరీక్షలో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు

*నేరేడుచర్ల డిసెంబర్ 30 ప్రభాతవార్త*



నేరేడుచర్ల లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ మొదటి లెవెల్ లో ఉత్తమ ప్రతిభను కనపరిచినట్లు శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ డి.సత్యనారాయణ సోమవారం తెలిపారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి ప్రతిభాపరీక్షలుదోహదపడతాయన్నారు. ఐ ఎన్ టి ఎస్ ఓ లో మూడు నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులు గణితంలో 42 మంది సైన్స్ లో 28 మంది జనరల్ నాలెడ్జిలో 13 మంది ఆంగ్లంలో 12 మంది రీజనింగ్ లో ఒకరు మొత్తంగా 96 మంది ప్రతిభ ప్రదర్శించగా రానున్న ఫిబ్రవరి 2 జరగబోయే రెండో లెవెల్ కి ఎంపిక అయినట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ శ్రీధర్ శ్రీవిద్య డిజిఎం సుధాకర్ ఆర్ఐ సుజిత కోఆర్డినేటర్స్ నాగేందర్ నాగేశ్వరరావు డీన్ విజయకృష్ణ ప్రైమరీ ఇంచార్జ్ శిరీష ఉన్నత పాఠశాల ఒలంపియాడ్ ఇన్ చార్జిఎన్ నరేష్ చారి ప్రైమరీ ఒలంపియాడ్ ఇంచార్జ్ నలిని ఉపాధ్యాయులు అభినందించారు

# పేద మధ్యతరగతి వర్గాల అభ్యున్నతి కొరకు ఎర్రజెండా పుట్టింది

*చింతలపాలెం డిసెంబర్ 30 (ప్రభాతవార్త ):*



పేద మధ్యతరగతి వర్గాల అభ్యున్నతి కొరకు ఎర్రజెండా పుట్టిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణ రెడ్డి అన్నారు..సోమవారం నల్లగొండలో జరుగుతున్న సిపిఐ 100 వ వార్షికోత్సవ బహిరంగ సభకు మండలంలోని సిపిఐ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. అంతకు ముందు అమరవీరుల స్మారక స్థూపం వద్దకు వెళ్లి, వారిని సంరించుకుంటూ , అమర వీరులకు జోహార్లు అంటూ నినాదాలు పలికారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ వంద సంవత్సరాల క్రితం పేద, మధ్యతరగతి వర్గాల అభ్యున్నతి కొరకు ఎర్రజెండా పుట్టి, నాటి నుంచి నేటి వరకు కూడా పేద ప్రజల సమస్యలపై విశ్రమించకుండా పోరాటం కొనసాగిస్తుందన్నారు. ప్రపంచ ప్రఖ్యాత తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటానికి నాయకత్వం వహించి, హైదరాబాదు రాష్ట్రాన్ని భారత యూనియన్ లో విలీనం చేసిన ఘన చరిత్ర సిపిఐ పార్టీది అని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు సిపిఐ పాత్ర కీలకమైనదని, భవిష్యత్తులోనూ కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన యువతను, మహిళలను, కార్మికులను, సమీకరించి ప్రజాపోరాటాలను నిర్వహించిచనునన్నట్లు ఆయన తెలిపారు. సభకు బయలు వెళ్లిన వారిలో అంకయ్య, రవి, జియలుద్దీన్, వీరబాబు, తదితరులు ఉన్నారు..

# నాగరాజుకు డాక్టరేట్

*గరిడేపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త :*

నిరుపేద కుటుంబంలో పుట్టి డాక్టరేట్ సాధించిన ఘనత సూర్యాపేట జిల్లా అబ్బి రెడ్డి గూడెం గ్రామానికి చెందిన రేవూరి నాగరాజుకు దక్కింది. పేద కుటుంబంలో పుట్టినప్పటికీ చిన్ననాటి నుండి కష్టపడి చదివి నేడు ఈ ఘనత సాధించాడు. 2009 నుంచి ఉస్మానియా యూనివర్సిటీలో చదివిన నాగరాజు ప్రొఫెసర్ డాక్టర్ ముక్తావాణి మార్గదర్శకత్వంలో సంస్కృతంలో చేసిన పరిశోధనకు డాక్టరేట్ పట్టాను సాధించారు. ఉస్మానియా యూనివర్సిటీలో చదువుతున్న సమయంలోనే విద్యార్థుల సమస్యలపై నిర్వహించే పోరాటాలలో పాల్గొన్నారు. అదే సమయంలో ఉవ్వెత్తున జరుగుతున్న తెలంగాణ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి సంఘం నాయకుడిగా కీలక పాత్ర పోషించారు. మారుమూల గ్రామంలో నుంచి యూనివర్సిటీ వరకు వచ్చి డాక్టరేట్ సాధించడం పట్ల నాగరాజు కు గ్రామస్ తులు అభినందన తెలిపారు.






# ట్రిపుల్‌ఆర్ ఉత్తర భాగం టెండర్లపై భూ నిర్వాసితుల నిరసన

చౌటుప్పల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

ట్రిపుల్‌ఆర్ ఉత్తర భాగంలో రాష్ట్ర ప్రభుత్వం టెండర్ల ప్రక్రియపై ఇచ్చిన ప్రకటన పూర్తిగా అశాస్త్రీయమని, 94 శాతం భూ సేకరణ అయిపోయిందని, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తప్పుడు లెక్కలు చెప్పి టెండర్ల ప్రక్రియను కొనసాగించాలని చేస్తున్న ప్రచారం బూటకమని భూ నిర్వాసిత రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్‌ను కలిసి తమ గోడును వెలుబుచ్చారు. ఈ నెల 31న పెద్ద ఎత్తున భూ నిర్వాసితులు హైదరాబాద్‌కు తరలి వెళ్లి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ లక్ష్మణ్‌లను కలిసి టెండర్ల ప్రక్రియ అశాస్త్రీయంగా సాగుతుందని విన్నవించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు చింతల దామోదర్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, దబ్బేటి



రాములు, మారుపాక లింగం, సందగళ్ల మల్లేశం, జాల వెంకటేశం, జాల శ్రీశైలం, నరసింహ, జంగయ్య, అంజయ్య, బొమ్మిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, ఏసిరెడ్డి దామోదర్‌రెడ్డి, పంకర్ల యాదయ్య, వల్లూరి బోగయ్య, గజ్వేల్, భువనగిరి భూ నిర్వాసితులు జోసెఫ్, శ్రీనివాస్, కనకరాజు, కార్తీక్ తదితరులున్నారు.

## ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డిని కలిసిన ఐఎన్‌టియుసి నాయకులు

చౌటుప్పల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

ఆల్ ఇండియా ఐఎన్‌టియుసి అధ్యక్షులు డా॥జి.సంజీవరెడ్డిని సోమవారం ఆయన నివాసంలో ఐఎన్‌టియుసి ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఐఎన్‌టియుసి బలోపేతం కోసం తీసుకోవాల్సిన అంశాలపై ప్రతినిధులకు ఆయన వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామచంద్రం, మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు ఎస్‌కె.బడేసాబ్, బ్లాక్ అధ్యక్షులు చామకూర రాజయ్య, మండల అధ్యక్షులు చామట్ల శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షులు



ముత్యాల గణేస్, మండల ప్రధాన కార్యదర్శి మహ్మద్ చాంద్‌పాషా, నారాయణపురం మండల అధ్యక్షులు చెక్క నర్సింహ, జిల్లా నాయకులు కంచర్ల జంగయ్య తదితరులున్నారు.

## ఫోటోగ్రాఫర్స్ జిల్లా ఉపాధ్యక్షునిగా పాలకుర్ల యాదయ్య

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా నారాయణపురంకు చెందిన పాలకుర్ల యాదయ్యగౌడ్, సహాయ కార్యదర్శిగా ఎస్‌కె.పాషాలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటో గ్రాఫర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. కాగా తమకు పదవులను అప్పగించిన రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పరిశీలన

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వాహణ నాణ్యతా ప్రమాణాలను పాటించాలని తహశీల్దార్ కృష్ణ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని జనగాం జెడ్పీ ఉన్నత పాఠశాలను తహశీల్దార్ కృష్ణ సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేసి ఏర్పాట్లను పరిశీలించారు. ఎలాంటి ఒడిదొడుకులు లేకుండా నాణ్యతా ప్రమణాలను పాటించి భోజనం తయారు చేసి వడ్డించాలని ఆయన సూచించారు.

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షున్ని కలిసిన శ్రీకాంత్

చౌటుప్పల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా ఘన విజయం సాధించిన జక్కిడి శివ చరణ్‌రెడ్డిని సోమవారం ఆయన నివాసంలో నల్లగొండ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోర్పునూరి శ్రీకాంత్‌గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్‌కుమార్, గట్టు సాయి సుందర్, ఆవుల రాజు, చింతల శివప్రసాద్ తదితరులున్నారు.

## సిపిఐ శత వార్షికోత్సవ మహాసభకు తరలి వెళ్ళిన నాయకులు

.నూతనకల్.. డిసెంబర్ 30 ప్రభాతవార్త.



.నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన సిపిఐ శత వార్షికోత్సవ మహాసభకు మండల కేంద్రం నుండి సిపిఐ మండల పార్టీ కార్యదర్శి కొట్ల ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు సోమవారం భారీగా తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో నాయకులు యానాల వెంకటరెడ్డి, మద్దెల రామ్మూర్తి, లింగయ్య, రవి, వెంకన్న, సైదులు, మల్లయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు కూలీలకు భరోసా పై భట్టి మాట ఉట్టిదేనా

నేరేడుచర్ల డిసెంబర్ 30 ప్రభాతవార్త..

రైతు కూలీల భరోసా పై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట ఉట్టిదేనా అనిహుజుర్ నగర్ నియోజకవర్గ బిఆర్ యస్ నాయకులు రాపోలునవీన్ కుమార్ విమర్శించారు. ఆయన సోమవారం నేరడుచర్లలో రైతు కూలి భరోసా పై దినపత్రికల్లోభట్టి హామీ ప్రకటన ను ప్రదర్శించిన సందర్భంగామాట్లాడుతూ రైతు కూలీలకు భరోసా కింద నగదు జమ చేస్తామని భట్టి విక్రమార్క చెప్పిన గడువు శనివారంతో ముగిసినప్పటికీ ప్రభుత్వం నుంచి ఉలుకూపలుకూ లేకుండా పోయిందని ఆరోపించారు. ఆర్థిక సాయం అందిస్తామని స్వయంగా డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి చెప్పడం, రూ.900 కోట్లు కేటా యిస్తామని ప్రభుత్వంలోనే కీలక మైన మంత్రి ప్రకటించడంతో రాష్ట్ర లోని రైతు కూలీలంతా ఎదురుచూశారు అని శనివారం నుంచే తమ ఖాతాల్లో రూ.6 వేల చొప్పున జమవుతాయని సంబరపడ్డారనిగడువు ముగిసినా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేకపోవడంతో ఈ హామీ ఎప్పటినుండి అమలవుతుందోనని రైతు కూలీలు ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు

## నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలి

నూతనకల్.. డిసెంబర్ 30 ప్రభాతవార్త



..నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని తుంగతుర్తి సీఐ శ్రీను అన్నారు. సోమవారం నూతనకల్, మద్దిరాల,తుంగతుర్తి పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఎస్సైలు,45 మంది సిబ్బందితో నూతన సంవత్సర వేడుకల గురించి సమావేశం ఏర్పాటు చేసి వారికి సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనకల్, మద్దిరాల, తుంగతుర్తి స్టేషన్ల పరిధిలో పటిష్టమైన బంధువస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు.వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనాలు నడిపవద్దని, రహదారులు బ్లాక్ చేసి ఉత్సవాలు చేయవద్దని, ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని, ఇల్లు, ప్రైవేట్ ఆస్తులపై, వీధిదీపాలపై రాళ్లు వేయడం,అద్దాలను పగలగొట్టడం వంటి పనులు చేయవద్దని, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్లను తీసివేసి వాహనాలు నడపడం చేసినట్లయితే, న్యూ ఇయర్ వేడుకలలో నిషేధిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు ఉపయోగించినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మద్యం దుకాణాదారులు నిర్ణీత సమయంలో దుకాణాలను క్లోజ్ చేయాలని, .న్యూ ఇయర్ ఆఫర్ల పేరిట సైబర్ నేరగాళ్లు ఆర్థిక నష్టం కలిగించే అవకాశం ఉన్నందున ఆన్లైన్లో అపరిచితులతో, వ్యక్తిగత సమాచారం,బ్యాంక్ అకౌంట్ వివరాలు,పిన్ నెంబర్ లను తెలియపరచవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై మహేంద్రనాథ్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందినమాజీ సర్పంచ్ వీరవల్లి చిన్నఅప్పయ్య

నేరేడుచర్ల డిసెంబర్ 30 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం దిర్శించర్ల మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ వీరవల్లి చిన్న అప్పయ్య (88) సోమవారం సాయంత్రం మృతి చెం దారు. ఆయన 1970 నుండి 1981 వరకు నిరంతరంగా 11 సంవత్సరాలు సర్పంచ్ గా పనిచేశారు. గత కొన్నేళ్ళుగా నేరేడుచర్ల మండల కేంద్రంలో స్థిరపడ్డారు. వయోభారంతో ఇటీవల అస్వస్థతకు గురై అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల నేరేడుచర్ల మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం , వాసవి వనిత క్లబ్, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ సభ్యులు సంతాపం వ్యక్తం చేశారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఐ ధర్నా

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త




సంస్థాన్‌నారాయణపురం మండలంలో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం నారాయణపురం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. మేళ్లచెర్వు తండా, నెల్లాంపాండు ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం కల్పించలాని, పాత తహశీల్దార్ కార్యాలయం శిధిలావస్థకు చేరుకుంటుందని, దాన్ని మినీ ఫంక్షన్ హాల్‌గా తీర్చిదిద్దాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ మామిడి కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు బచ్చనగోని గాలయ్య, చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, వీరమల్ల యాదయ్య, పల్లె మల్లారెడ్డి, సింగపంగ మల్లయ్య, పందుల యాదగిరి తదితరులున్నారు.

## గ్రూప్-4 ఉద్యోగం సాధించిన కానిస్టేబుల్ గణేష్

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త

అంకిత భావం, పట్టుదలతో కృషి చేస్తే సాధించలేనిది లేదని నారాయణపురం ఎస్ఐ జగన్ అన్నారు. సంస్థాన్‌నారాయణపురం పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న గణేష్ గ్రూప్-4 ఉద్యోగం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పోలీస్ స్టేషన్‌లో పోలీసు సిబ్బందితో కలిసి ఘనంగా సత్కరించారు.



# అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

*భువనగిరి రూరల్ డిసెంబర్ 30 (ప్రభాతవార్త) :*

భువనగిరి పట్టణ ప్రభుత్వ ఐటిఐ కళాశాల సమీపంలోని హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారి వద్ద అండర్ పాస్ నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం సిపిఎం భువనగిరి మండల కమిటీ, పెంచికలపహాడ్, రామకృష్ణాపురం గ్రామ శాఖల ఆధ్వర్యంలో అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ ఐటిఐ ముందు నిరసన దీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ రామకృష్ణాపురం, పెంచికల్ పహాడ్ గ్రామాలతో పాటు నాలుగు మండలాలకు చెందిన 40 గ్రామాలకు పైగా ప్రజలు తమ ప్రయాణాన్ని రాకపోకలను భువనగిరి పట్టణానికి కొనసాగించడానికి అడ్డంగా ఉన్న జాతీయ రహదారిని దాటుతున్న క్రమంలో యాక్సిడెంట్స్ జరిగి తమ ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. పాల వ్యాపారులు, విద్యార్థులు, కార్మికులు, కులవృత్తిదారులు పనుల కోసం రాకపోకలు ప్రయాణం కొనసాగిస్తున్నారని ఈ సందర్భంలో అండర్ పాస్ లేక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఇప్పటికే 25 మంది పైగా ప్రాణాలు పోగొట్టుకున్నారని, 80 మందికి పైగా కాళ్లు, చేతులు విరిగి శత గాత్రులుగా మారి లక్షలాది రూపాయలు అప్పులు చేసి వైద్యం చేసుకుని పనిచేయని పరిస్థితులలో ఉన్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వాళ్ల వెంటనే స్పందించి అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని, చేపట్టే వరకు సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాన్ని కొనసాగిస్తామని, ఈ కార్యక్రమానికి ప్రజలు కలిసి రావాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ దీక్షా సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మాజీ సర్పంచ్ మండల కమిటీ సభ్యులు సిలువేరు ఎల్లయ్య, ఆదర్శ రైతు మండది సిద్ధారెడ్డి, మండల కమిటీ సభ్యులు కొండాపురం యాదగిరి, శాఖ కార్యదర్శి సుబ్బురు పోషయ్య, ప్రమాదంలో గాయపడిన బోనగిరి సోమయ్య, బోనగిరి చంద్రమౌళి, పిట్టల కృష్ణయ్య, సుబ్బురు చిన్న బీరు మల్లయ్య, జిట్టి వెంకటరెడ్డి కూర్పోగా ఈ కార్యక్రమానికి మద్దతుగా మాజీ జెడ్పిటిసి సుబ్బూరు బీరుమల్లయ్య, మాజీ ఎంపిటిసి కంచి మల్లయ్య, సిపిఎం భువనగిరి పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, మండల పట్టణ నాయకులు ఎదునూరి మల్లేశం, కొండా అశోక్, బందెల ఎల్లయ్య, వనం రాజు, అబ్దుల్లాపురం వెంకటేష్, ప్రజా సంఘాల నాయకులు వడ్డబోయిన వెంకటేష్, ఎండి. సలీం, దయ్యాల మల్లేశం, శాఖ కార్యదర్శులు మచ్చ భాస్కర్, కూకుట్ల కృష్ణ, జిట్ట అంజిరెడ్డి, మాటూరి కవిత, ఆయా గ్రామాలకు సంబంధించిన చింతల బాలకృష్ణ ,జిట్టా బలవంత రెడ్డి, భువనగిరి బాలరాజు, మాటూరి ఎల్లయ్య, చింతల జమ్మయ్య, దంతూరి సత్తయ్య, సిరికొండ వెంకటేష్, ఆకుల ప్రభులింగం, మంగా పర్వతాలు, చిన్నం వెంకటేశం, సిలువేరు అశోక్, సుబ్బురు పెద్ద కృష్ణయ్య, సిలువేరు బిక్షపతి, బాల్ద రాములు, దూదల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.




# వలిగొండ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేయాలి

*వలిగొండ డిసెంబర్ 30 (ప్రభాతవార్త) :*

పాఠశాలలో విద్యార్థులకు భరోసా బాధ్యత వహించాల్సిన ప్రిన్సిపాల్ దాడులకు పాల్పడడం సరైన చర్య కాదు అని సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రం అందజేయడం



జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ, రాజు లు మాట్లాడుతూ మోడల్ స్కూల్లో చదువుతున్న 20 మంది



విద్యార్థినులపై బాధ్యత భరోసా కల్పించాల్సిన ప్రిన్సిపలే విద్యార్థినులపై దాడికి పాల్పడడం సరైనది కాదన్నారు. ఈ దాడిలో ఇద్దరు విద్యార్థినిలకు చెయ్యి ప్యాచర్ అయితే కనీసం తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లి ప్రిన్సిపాల్ ను విచారిస్తే బాధ్యతరహితంగా వ్యవహరించడం జరిగింది దని,ఇలాంటి విధానాలు సరైనవి కాదన్నారు. వెంటనే మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలన్నారు.ఈ ఘటన జరిగి 20 రోజులు గడుస్తున్నా జిల్లా విద్యా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వివరించడం జరుగుతా ఉందన్నారు. వెంటనే జిల్లా విద్యారంగ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, ఈర్ల రాహుల్, కొలనుకొండ సతీష్, భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

## రామన్నపేట ఎస్సై పి.మల్లయ్య

*రామన్నపేట, డిసెంబర్ 30 (ప్రభాతవార్త) :*

రక్తదానం ప్రాణదానంతో సమానమని రామన్నపేట ఎస్సై పి.మల్లయ్య అన్నారు. రామన్నపేట మండల కేంద్రంలో మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ ఆధ్వర్యంలో గురు హాస్పటల్ సహకారంతో సోమవారం రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. శిబిరాన్ని రామన్నపేట ఎస్సై పి మల్లయ్య ప్రారంభించి మాట్లాడారు. భారతదేశంలో దాదాపు 10 శాతం రక్త కొరతతో ఉన్నదని దానిని అధిగమించడానికి యువకులు రక్తదానం చేయుటకు ముందుకు రావాలని కోరారు. రక్తదానం చేయడం వల్ల అనేక రోగాలు దూరం అవుతాయనిఅన్నారు. ఈ కార్యక్రమంలో 40మంది యువకులు రక్తదానం చేశారు. చాల మంచి కార్యక్రమం చేశారని గురు హాస్పిటల్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ కళ్లెం సైదులు, వినయ్, సాపిడి రాంప్రసాద్, మాతృదేవోభవ పితృదేవోభవ వ్యవస్థాప అధ్యక్షులు కుర్మేటి నవీన్ కుమార్, సామాజిక కార్యకర్తలు సోముల యాదగిరి, వేముల సైదులు, మేడి రాజు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు నిబంధనలను పాటించాలి

## ఎస్సై జి.సైదులు

*గుండాల, డిసెంబర్ 30 (ప్రభాతవార్త):*

, పోలీస్ నిబంధనలను పట్టించుకోకపోతే వాదులపై చర్యలు తప్పవని గుండాల ఎస్సై జి సైదులు అన్నారు. సోమవారం అయినా విలేకరులతో మాట్లాడారు. పాత సంవత్సరం పోయి కొత్త సంవత్సరం వచ్చే సందర్భంగా జరిగే కార్యక్రమాలల్లో యువకులు, ప్రజలు తాగి రోడ్లమీదకి వచ్చినట్లయితే బాధ్యులపై చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. డిసెంబర్ 31 రాత్రి గ్రామాల్లో గట్టి బందో బస్తు ఏర్పాటు చేస్తున్నా మని,ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.తల్లిదండ్రులు పిల్లలకు బైకులు ఇచ్చినట్లయితే తల్లి తండ్రుల మీద కూడా కేసు నమోదు చేస్తామని, జిల్లా పోలీసు అధికారి ఆదేశాల మేరకు గుండాల మండలం లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి గ్రామంలో కూడా పోలీసు వాహనాలతో మొబైల్ పెట్రోలింగ్ నిర్వహించి ఆయా గ్రామాల సేవలందిస్తామని అన్నారు. ప్రజలు సహకరించి పోలీసుల సేవలను సద్వినియం చేసుకోవాలని ఎస్ఐ కోరారు.



# మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన అధికారులు


*గుండాల, డిసెంబర్ 30 (ప్రభాతవార్త) :*

మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో వడ్డించే మధ్యాహ్న భోజనాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం అధికారుల బృందాలు పరిశీలించారు. మండలంలోని సుద్దాల ఉన్నత పాఠశాలలో తాసిల్దారు జలజ కుమారి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు తో కలిసి భోజనం చేశారు. అలాగే మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజనం విధానాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ లింగారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా పాఠశాల హాజరు శాతాన్ని, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన కూరగాయలను,పరిసర ప్రాంతాలను తనిఖీ చేసి నాణ్యమైన కూరగాయలను విద్యార్థులకు అందించాలన్నారు. విద్యార్థులతో కూర్చొని మధ్యాహ్న భోజనాన్ని చేశారు

# విశ్వకర్మ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా వెల్దుర్తి వేణుగోపాల్

*భువనగిరి రూరల్ డిసెంబర్ 30 (ప్రభాతవార్త) :*

భువనగిరి విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సహకార సంఘం భవనంలో జిల్లా అధ్యక్షులు వడ్లకొండ ఉపేంద్ర చారి అధ్యక్షతన సోమవారం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా వెల్దుర్తి వేణుగోపాల్ చారి, కార్యదర్శిగా కొల్లోజు వెంకటాచారిని కార్యవర్గ సభ్యుడుగా కటకమోజ్ ప్రతాప్ చారిని ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు నియామక పత్రాన్ని అందజేశారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘం అభివృద్ధికి తమ శక్తి మేరకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కుందారపు కృష్ణచారి, వడ్రంగి సంఘం అధ్యక్షులు చిన్నోజు నరేంద్ర చారి, పట్టణ ప్రచార కార్యదర్శి తంగళ్లపల్లి చందు, స్వర్ణకార సంఘం అధ్యక్షులు ఇటుకల దేవేంద్ర చారి , పట్టణ స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి శ్రీనివాసచారి , కోశాధికారి మునిగంటి సాయి తదితరులు పాల్గొన్నారు.





# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

## భువనగిరి డిసిపి ఎం రాజేష్ చంద్ర

*భువనగిరి రూరల్ డిసెంబర్ 30 ప్రభాతవార్త :*



నూతన సంవత్సర వేడుకలులో యువతి,యువకులు ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్తు తో పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రమాదాలకు దూరంగా ఉంటూ పిల్లలు పెద్దలు వారి ఇండ్లలో ఉత్సవాలు జరుపుకోవాలని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేశామని అన్నారు. డిసెంబర్ 31 రాత్రి వేడుకలు, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, పటిష్ఠమైన బందోబస్త్,పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు.పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను ప్రజలకు ఇబ్బందులకు గురిచేసేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు రాత్రి 12:30 గంటల వరకు పూర్తి కావాలని ఆదేశాలు జారీ చేశారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తవహించి మైనర్స్ కు వాహనాలు ఇవ్వవద్దని, డీజేలు,మద్యం మత్తులో వాహనాలు నడపడం,రహదారులు బ్లాక్ చేసి ఉత్సవాలు జరుపుకొని మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే పోలీసులను సంప్రదించాలని పిలుపునిచ్చారు.ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్ల వేయడం, అద్దాలను పగలగొట్టడం చట్ట ప్రకారం నేరం రుజువు అయితే జైలు పలుగుతారని తెలిపారు.ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం,శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని,న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని .మద్యం దుకాణదారులు మైనర్లకు మద్యం అమ్మకూడదని . న్యూ ఇయర్ అఫర్ ల పేరిట సైబర్ నేరగాళ్ల ఆర్థిక నష్టం కలిగించే అవకాశం ఉన్నదని,ఆన్లైన్ నందు, అపరిచితులతో వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ అకౌంట్ వివరాలు, ఓటిపి నెంబర్స్ ఇవ్వవద్దని కోరారు.అంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని డీసీపీ హెచ్చరించారు. అత్యవసర సమయంలో స్థానిక పోలీసు అధికారులకు, డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలు ఉపయోగించుకోవాలి కోరారు.

## పెండింగ్ లేకుండా ఆర్జీలను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు

*భువనగిరి,డిసెంబర్ 30 ప్రభాతవార్త :*



వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల వచ్చిన ప్రజల నుంచి 57 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 35, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 5, మున్సిపాలిటీ 4,సంక్షేమ శాఖ 3,జిల్లా పంచాయితీ శాఖ 3, హౌసింగ్ 2, ల్యాండ్ సర్వే 2,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ,పోలీస్,విద్య శాఖకు ఒక్కొకటి చొప్పున ప్రజల నుంచి స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ , జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగి రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అర్హులకి ఇందిరమ్మ గృహాలు

### ప్రజావాణిలో 70 దరఖాస్తులు

### ప్రవేశ పరీక్ష పై అవగాహన కల్పించాలి

### శ్రీ లింగమంతుల స్వామి జాతరకు ఎర్పాట్ల పై సమీక్ష.

### జాతర లో శానిటేషన్, త్రాగు నీటి సమస్య లేకుండా చూడాలి.

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)*

అర్హులైన వారిని గుర్తించేందుకే ఇందిరమ్మ ఇల్లుల సర్వే చేపట్టడం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారులు తప్పకుండా వారానికి రెండు సార్లు సర్వే వివరాలపై సమీక్ష నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి లో అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖ అధికారులకి పంపించారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక శ్రద్ద పెట్టి పరిష్కరించాలని సూచించారు. ఫిబ్రవరి 2025 గురుకులాల్లో 5 వ తరగతి ప్రవేశ పరీక్ష పై అలాగే ట్రైబల్, సాంఘీక సంక్షేమ పాఠశాలలో 6,7,8 వ తరగతి లలో బ్యాక్ లాక్ ప్రవేశాలకి జరిగే పరీక్షలపై ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకి ప్రత్యేక అవగాహన కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి కలెక్టర్ సూచించారు.తదుపరి పెద్దగట్టు శ్రీ లింగమంతుల స్వామి వారి జాతర ఏర్పాట్ల పై వివిధ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖ లు సమన్వయం చేసుకుంటూ జాతర ని విజయవంతం చేయాలని సూచించారు.జాతర కొరకు 70 ఎకరాల స్థలం గుర్తించటం జరిగిందని ఆర్డీవో సూర్యాపేట తెలిపారు. జాతర కి సంబందించిన అన్ని ఏర్పాట్లు సూర్యాపేట ఆర్ డి ఓ సూపర్ వైజ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. గుట్ట పై భక్తులకి ఎలాంటి ఇబ్బంది లేకుండా క్యూ లైన్ ఏర్పాటు చేయాలని, ఎండ తగ్గలకుండా చల్లని చలువ పందిరి ఏర్పాటు చేయాలని, గుడి చుట్టూ కలరింగ్ లైట్స్ ఏర్పాటు చేయాలని దేవాదాయ అధికారులకి సూచించారు.శానిటేషన్ సమస్య లేకుండా ఎక్కువ మంది సిబ్బంది ని, వ్యర్థ పదార్దాలను తరలించుటకు ఎక్కువ ట్రాలీలను ఏర్పాటు చేసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. అలాగే భక్తులకి త్రాగునీటి సమస్య లేకుండా మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ అధికారులు సమన్వయం చేసుకుంటూ త్రాగు నీటి వసతి ఏర్పాటు చేయాలని సూచించారు.అప్రోచ్ రోడ్లు త్వరగా పూర్తి చేయాలని , కోనేరు వద్ద కలర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు.ఎక్కువ మంది భక్తులు వస్తారు కాబట్టి ఎలాంటి వ్యాధులు ప్రభలకుండా డాక్టర్లను, స్టాప్ నర్సులను, సిబ్బంది ని,అంబులెన్సు అలాగే అన్ని రకాల మందులు ఏర్పాటు చేసుకోవాలని డి యం హెచ్ ఓ కి సూచించారు. గుట్ట పైన,కింద సి సి కెమెరా లు ఏర్పాటు చేయాలని,జాతర జరిగే ఐదు రోజులు 24 గంటలు పని చేసే విధంగా చూడాలని తెలిపారు.జాతర లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా భారీ కేడింగ్ లు,భద్రత ఏర్పాట్లు చేయాలని డి ఎస్ పి రవి కి సూచించారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకి ఆర్ టి సి బస్సులు ఏర్పాటు చేసి గుట్ట దగ్గరలో బస్టాండ్ ఏర్పాటు చేయాలన్నారు.గుట్ట చుట్టూ గుర్తించిన 70 ఎకరాలలో భక్తులకి ఎలాంటి ఆటంకం లేకుండా లైటింగ్ ఏర్పాటు చేయాలని అలాగె జనరేటర్స్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. షాప్ లకి, వీధి లైట్లకు వేర్వేరు ఫిడర్స్ ఏర్పాటు చేసి విద్యుత్ నిరంతర సరఫరా చేయాలని అధికారులకి సూచించారు. జాతర లో విధులు నిర్వహించే సిబ్బందికి ఐ డి కార్డులు ఇచ్చి హాజరు నమోదు చేసుకోవాలని అధికారులకి తెలిపారు.జాతర లో ఏర్పాటు చేసే హోటల్స్, పాస్ట్ పుడ్ సెంటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని పుడ్ కమిటీ ల ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. తూనికలు కొలతలు లో తేడా లేకుండా, ఎక్కువ ధరలకి విక్రయించకుండా దుకాణలపై నిఘా పెట్టాలని అలాగే పైరింజన్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా మీడియా పాయింట్, ఛాయా చిత్ర ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.ప్రజావాణి లో మొత్తం 70 దరఖాస్తు లు వచ్చాయని రెవిన్యూ శాఖ కి సంబంధించి 27 ధరఖాస్తులు,జిల్లాలోని వివిధ ఎం పి డి ఓ లకి 10 దరఖాస్తులు, డి ఆర్ డి ఎ కి 8 దరఖాస్తులు, మిగిలిన 25 దరఖాస్తు లు వివిధ శాఖ లకి వచ్చాయని వాటిని పరిష్కరించుటకి సంబంధిత అధికారులకు పంపించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ ఎ పి డి వి వి అప్పారావు, డీఎఫ్ఓ సతీష్ కుమార్ ,సూర్యాపేట ఆర్ డి ఓ వేణు మాధవ్, డి ఎస్ పి రవి,డి యం హెచ్ ఓ కోటాచలం, డి ఈ ఓ అశోక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సుపారీటిడెంట్లు పద్మారావు, సాయిగౌడ్, శ్రీలత, సిబ్బంది పాల్గొన్నారు



## భూగర్భ జలలను ప్రతి ఒక్కరు కాపాడాలి :అడిసనల్ కలెక్టర్

*గంగాధర్ ప్రభాతవార్త డిసెంబర్ 30*

బొమ్మలరామారం :భూగర్భ జలలను ప్రతి ఒక్కరు వీధిగా కాపాడాలని యాదాద్రి భూనగిరి జిల్లా స్టానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు సోమవారం నాడు మండల కేంద్రం లోని రైతు వేదిక లో భూగర్భ జలల లభ్యత నిర్వహణ మరియు అధివృధి అవగాహనా సదాసుకు అయన ముఖ్య అతిగా హాజరు అయి మాట్లాడుతూ భూగర్భ జలాలు పోయిన సంవత్సరం కంటే ఈ సంవత్సరం తగ్గాయి అని భూగర్భ జలలను ప్రతి ఒక్కరు కాపాడాలని అన్నారు బోర్ బండ్ల యజమానులు నిబంధాలను పాటించాలని ప్రతి ఒక్కరు అనుమతి తీసుకోవాలన్నారు రైతులకు చిన్న గా ఇల్లు కట్టుకునే వాళ్ళు అనుమతి అవసరం లేదు అని మిగతా వారు అందరు అనుమతి తీసుకోవాలని అన్నారు హైదరాబాద్ కి కూత పెట్టు దూరం లో వున్నా ఈ మండలం కూరగాయలు ఎక్కువ పండించాలని సూచించారు ఇంకుడు గుంతలు ప్రతి ఒక్కరు నిర్మించాలని అన్నారు వర్షపు నీటిని ప్రతి ఒక్కరు కాపాడాలని కోరారు అనంతరం జడ్ పి ఎచ్ ఎస్ స్కూల్ విద్యార్థులు నీటి సేవ చెక్ డ్యామ్ ప్రాజెక్ట్ చేసిన విద్యార్థులను అభినందంచారు ఈ కారిక్రమలో జిల్లా ఏ ఈ ఓ గోపాల్ డీ టీ ఓ ఇమ్రాన్ సయ్యద్ ఏమ్మెర్వో శ్రీనివాస్ ఎంపీడీఓ రాజా తివిక్రమ్ పాక్స్ చైర్మన్ గుదే బాలనర్సింహా యమ్ ఈ ఓ రోజా రాణి రైతులు పాలుగోన్నారు




విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

సూర్యాపేట జిల్లా : సూర్యాపేట, సూర్యాపేట టౌన్,
సూర్యాపేట రూరల్,
అనంతగిరి, పెన్‌పహాడ్, అర్వపల్లి, ఆత్మకూర్(ఎస్)

వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364